بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 24

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

13 జూన్ 2019, 09 షవ్వాల్ 1440, హి.ఖ, 13 ఎహ్సాన్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰہَ بِہٖ عَلِیۡمٌ ○

**మీకు అత్యంత ప్రీతి కరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు పుణ్యము పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని బాగుగా ఎరుగును.**

**(ఆలే ఇమ్రాన్: 93)**

దేవుడు ఈ భవదీయుడికి చేయించిన నామకరణంలో కూడ ఒక విచిత్రమైన సంకేతము గలదు. గులాం అహ్మద్ ఖాదియాని అనే పేరును సంఖ్యా శాస్త్రము ప్రకారముగా లెక్కించినచో ఆ పదాల మొత్తం పదమూడు వందలు (1300) వచ్చును. అనగా ఈ పేరు గల ఇమాం 14వ శతాబ్ధపు ఆరంభకాలంలో అవతరించునని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సంజ్ఞా రూపంలో తెల్పినారు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఎలాంటి తత్వవేత్తలైన కూడ వారు ఒక్కసారి ఆలోచించినచో నిర్ణయిత సంకేతము పూర్తి అయినప్పుడు నిర్ధారించబడిన అవతార పురుషులు కూడ ఎక్కడో ఒక చోట తప్పకుండా అవతరించి యుండునని గ్రహించును. ఈ సంకేతము ఏదేని సంఖ్యా శాస్త్రము ప్రకారం వెలుగులోకి వచ్చునది కాదు. ముందుగా తెల్పినట్లుగా ఒక వ్యక్తి తనకు తాను మహ్దీనని ప్రకటించుకున్న సమయంలో ఈ సంకేతము బహిర్గతమగును. ఆధమ్ నుండి ఈ మహ్దీ వరకు ఇలాంటి సంకేతం ఎన్నడు బహిర్గతం కాలేదు అని విషయమును గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెల్పినారు. ఒకవేళ ఎవరైన చారిత్రపరంగా ఇలా జరిగినట్లు నిరూపించినచో మేము స్వీకరించెదము.

మరొక సంకేతమేమనగా, ఆ సమయంలో ఒక ధృవతార ప్రకాశించును. అనగా చాలా క్రితం ప్రకాశించి ఆరిపోయిన నక్షత్రము మరల ప్రకాశించును. అనగా మసీహ్ నాస్రి కాలంలో ప్రకాశించినట్టి ధృవతార ప్రకాశించును. నేడు ఆ నక్షత్రము కూడ ప్రకాశించడం ప్రారంభించి యూదులకు మసీహ్ ఆగమనంను గూర్చి ఆకాశ సందేశము నందించింది. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో తెలియునదేమనగా, వ ఇజల్ ఇషారు ఉత్తిలత్- వ ఇజల్ వుహూషు హుష్షిరత్ - వ ఇజల్ బిహారు సుజ్జిరత్ - వ ఇజన్నుఫుసు జువ్విజత్ - వ ఇజల్ మవూదత్ సుఇలత్ - బి అయ్యి జన్‌బిన్ ఖుతిలత్ - వ ఇజ స్సుహూపు నుషిరత్ (తక్వీర్: 5-11) అనగా పది మాసములు గర్భములు గల ఆడ ఒంటెలు కాపల కాయక వదిలి వేయబడినప్పుడు. మృగ స్వభావము గల వారిని ప్రోగు చేయబడినప్పుడు. సముద్రములు చీల్చి వేయబడునప్పుడు. మానవులు కలిపి వేయబడు నప్పుడు. జీవించి ఉండగా పాతిపెట్టబడునది (తనను గూర్చి) అడగబడినప్పుడు. (అనగా) ఏ పాప ఫలితముగా చంపబడినది?. గ్రంథములు ప్రచురించబడునప్పుడు.

మసీహ్ మౌవూద్ అవతరించు ప్రదేశము:-

ఇప్పుడు అవతరించు ప్రదేశమును గూర్చి చర్చించెదము. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసి విషయమేమనగా దజ్జాల్ తూర్పు దిక్కు నుండి బయటికి వచ్చునని తెలుపబడింది. దాని అర్థం మన దేశము. ఈ విషయమును గూర్చి హజజుల్ కరామ రచయిత విపత్తును సృష్టించు దజ్జాల్ భారతదేశం నుండి వెలువడునని, ఫలితముగా మసీహ్ మౌవూద్ కూడ దజ్జాల్ వెలువడిన ప్రాంతంలోనే అవతరించునని, ఆ గ్రామము పేరు ఖదఅ అని అనగా ఖాదియాన్‌కు సంక్షిప్త నామము అని కూడ లిఖించడం జరిగింది. యమన్ దేశంలో కూడ ఇలాంటి పేరు గల గ్రామము ఉండడం కూడ సాధ్యమే. కాని యమన్ హిజాజ్ దేశానికి తూర్పు దిక్కున గాకుండా దక్షణ దిక్కున గలదనే విషయాన్ని మార్చిపోకూడదు. చివరికి ఈ పంజాబ్ రాష్ట్రంలోనే లుధియాన వద్ద ఖాదియాన్ అనే మరొక గ్రామము కూడ గలదు.

ఇవన్నియు గాకుండా దేవుడు ఈ భవదీయుడికి చేయించిన నామకరణంలో కూడ ఒక విచిత్రమైన సంకేతము గలదు. ఎందుకనగా గులాం అహ్మద్ ఖాదియాని అనే పేరును సంఖ్యా శాస్త్రము ప్రకారముగా లెక్కించినచో ఆ పదాల మొత్తం సంఖ్య పదమూడు వందలు (1300) వచ్చును. అనగా ఈ పేరు గల ఇమాం 14వ శతాబ్ధపు ఆరంభకాలంలో అవతరించును. మొత్తానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ విషయంను గూర్చినే సంజ్ఞా రూపంలో తెల్పినారు.

భూమండలపు, ఆకాశపు ఆపదలు:-

ఆపదలు కూడ ఒక సంకేతముగానే భావించబడును. ఆకాశ ఆపదలు కరువు కాటకాలు, ప్లేగువ్యాది, మహామ్మారి వంటి రూపంలో వచ్చెను. ప్లేగువ్యాది ఎంతటి భయంకరమైన మహమ్మారి అనగా అది ప్రభుత్వాన్ని కూడ కంపింప జేసింది. ఒకవేళ ఆ మహమ్మారి అలాగే ముందుకు సాగినచో ఈ దేశము మొత్తము నాశనమయ్యేది. అదే విధముగా భూమండలపు ఆపదలను చూసినచో అవి యుద్ధాల రూపంలో, భుకంపాల రూపంలో వచ్చి దేశాన్ని అతలకుతలం చేశాయి. దేవుని అవతారుడు కూడ తన నిదర్శనంగా ఆకాశ సంకేతాలు తప్పకుండా చూపించవలెను. లేఖ్రాంను గూర్చిన సంకేతము ఏమైన చిన్నపాటి సంకేతమా?. ఒక మల్ల యుద్ధం వలే చాలా కాలం ఒకే నిబంధనతో అది కొనసాగింది.

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా ఉపవాసముల విధింపు, వాటి ప్రాముఖ్యత, ఈ నెలలో విశ్వాసుల బాధ్యతలు, దుఆ (ప్రార్థన) ఆమోద పద్ధతులను తెలిపెను. మన కొరకు నియమించిన ఈ నెలలో అల్లాహ్ తఆలా తన దాసుల సమీపమునకు వచ్చును. షైతాన్‌ను బంధించును. కావున అల్లాహ్ తఆలా తరపున దాసులపై ఇంతగా కరుణ, శుభముల ద్వారము తెరిచినప్పుడు మనము అల్లాహ్ తఆలా మాటను విని ఉపవాసముల హక్కు చెల్లించుటకు పూర్తిగా ప్రయత్నించవలెను.

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. మీపై ఉపవాసములు విధిగావింపబడినవి. మొదటి సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు నిష్టాపరతను అవలంభించుటకే విధి గావింపబడినవి. నిష్టాపరత అనగా ఏమిటి?. నిష్టాపరత అనగా మీరు శారీరక, ఆధ్యాత్మిక బలహీనతల నుండి రక్షించుకోవడం. నేను ముందుగా తెల్పినట్లుగా మీరు ఆకలితో ఉండాలని అల్లాహ్ తాలా కోరుకోవడం లేదని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ నెలలో షైతాన్ బంధించబడును, కట్టివేబడునని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినను ప్రపంచములో రమజాన్ మాసములో పాపములు, నేరములు ఎందుకు చేయబడుచున్నవి? ఉపవాస వాస్తవమును గ్రహించుచు నిష్టాపరతను పాటించినవారి కొరకు ఉపవాసము రక్షణకవచకంగా మారును, వారే షైతాన్ దాడుల నుండి రక్షించబడుతారు. అసలైన ఈ ఉద్దేశమును మనము సదా గుర్తుంచుకోవలెను.

ప్రపంచ వాసుల స్థితుల కొరకు కూడ తరచుగా దుఆ చేయగలరు. వీరు శరవేగంగా వినాశనము వైపు పరుగిడుచున్నారు. అల్లాహ్ తఆలా వీరికి సద్బుద్ధి ప్రసాదించుగాక! ఈ వినాశనము నుండి రక్షించబడుటకు వీరు అల్లాహ్ తఆలాను గుర్తింతురు గాక!.

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 10 మే 2019 ( 10 హిజ్రత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝ اَيَّامًا مَّعْدُوْدٰتٍ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝

అనగా ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

(ఈ ఉపవాస నియమము ) నిశ్చిత దినములకే పరిమితమైనది, కాని మీలో ఎవరికైనను అనారోగ్యమున్న గాని, ప్రయాణమునందున్న గాని (ఆ దినములలో ఉపవాసము చేయక) మరెప్పుడైనను ఉపవాసమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. సామర్థ్యమున్న వారు ఒక పేదవానికి అన్నము తినుపించుట పరిహారము. ఎవ్వరైనను సత్కారము చేసినచో అతనికి అది చాలా మంచిది. మీరు తెలిసి ఉపవాస నియమును పాటించినచో మీకది మంచిది.

మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణములతో, సత్యాసత్యముల తారతమ్యమమును వివరించు అంశములతో, ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైనను ఈ మాసము పొందినచో ఉపవాస నియమమును పాటించవలయును. అనారోగ్యముగా నున్నవారు, ప్రయాణములో నున్నవారు తరువాతి దినములలో ఉపవాస నియమము పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలయును. మీకు సౌకర్యము కలిగించట అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కలిగించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుము. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుము.

నా గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వుందును. నన్ను పిలుచుచు ప్రార్థించు వాని ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచవలయును. (అల్ బఖరహ్:184-186)

ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా ఉపవాసముల విధింపు, వాటి ప్రాముఖ్యత, ఈ నెలలో విశ్వాసుల బాధ్యతలు, దుఆ (ప్రార్థన) ఆమోద పద్ధతులను తెలిపెను. మన కొరకు నియమించిన ఈ నెలలో అల్లాహ్ తఆలా తన దాసుల సమీపమునకు వచ్చును. షైతాన్‌ను బంధించును. కావున అల్లాహ్ తఆలా తరపున దాసులపై ఇంతగా కరుణ, శుభముల ద్వారము తెరిచినప్పుడు మనము అల్లాహ్ తఆలా మాటను విని ఉపవాసముల హక్కు చెల్లించుటకు పూర్తిగా ప్రయత్నించవలెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. రమజాన్‌లో ఏ ఏ విశిష్టతలు వున్నవో, అల్లాహ్ తఆలా ఏ ఏ విధంగా మీపై కరుణామయుడగునో మీకు తెలిసినచో సంవత్సరం పొడుగునా రమజాన్ వుండవలెనని, సంవత్సరమంతా అల్లాహ్ తఆలా శుభములను అందుకోవాలని మీరు ఆశింతురు. అల్లాహ్ తఆలా మన ప్రయోజనము కొరకే ఉపవాసములను విధించెను. ఆధ్యాత్మిక, శారీరక ప్రయోజనములను మనము ఉపవాసములతో పొందవచ్చును. నేడు ముస్లిమేతర డాక్టర్లు కూడ ఈ ఉపవాసములతో ఏకీభవిస్తున్నారు. గతంలో ఒక్కరిద్దరు మాత్రమే ఉండేవారు. కాని రోజురోజుకు వారి సంఖ్య కూడ పెరిగిపోవుచున్నది. ఉ

పవాసముల వలన మానవుని శరీరం తాజాగా మారును. కొందరు ముస్లిమేతర డాక్టర్లు ఉపవాసము వలన మానవునికి క్రమశిక్షణ కూడ అలవడుతుందని కూడ వ్రాస్తున్నారు. మొత్తానికి ఈ ప్రపంచీకులు ఏకీభవించినను, ఏకీభవించకున్నను ఒక స్వచ్ఛమైన విశ్వాసి మాత్రం ఉపవాసము మానవుని ఆరోగ్యమును మెరుగుపరచడమే గాక అంతకంటే ఎక్కువగా అతని ఆధ్యాత్మిక పరమైన స్థితిని మెరుగుపరచుటకు కారణమగునని విశ్వసించును. కావున అల్లాహ్ తఆలా ఈ ఆదేశమును మనము పాటించుచు రమజాన్ మాసములో తమ ఆధ్యాత్మిక స్థితిలో ప్రగతి చెందుటకు శతవిధాలా ప్రయత్నించవలెను.

ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా వివరించిన విషయములిట్లు గలవు. ఒక విశ్వాసి, ఒక ముస్లింపై ఒకవేళ అతడు స్వచ్ఛమైన ముస్లిమైనచో అతనిపై ఉపవాసము విధించబడెను. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆకలితో ఉండడం ఉపవాసమనబడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " ఈ ఉపవాసముల వలన దేవుని ఉద్దేశమేమనగా ఒక ఆహారమును తగ్గించి మరొక ఆహారమును పెంచుకోవలెను. కేవలం ఆకలితో వుండుటయే దీని ఉద్దేశము కాదని ఒక ఉపవాసి సదా గుర్తుంచుకోవలెను. అతడు ఎల్లప్పుడు దైవస్మరణలో నిమగ్నమైవుండవలెను. తద్వారా అతనికి అల్లాహ్ తఆలాతో ఒక ప్రత్యేక అనుబంధము, అనుసంధానం ఏర్పడుతుంది." అనగా దేవునితో అనుబంధము, అతని ఆరాధనలో, దైవస్మరణలో మానవుడు ప్రగతి చెందవలెను. ప్రపంచము వైపు తక్కువ ఆసక్తి చూపవలెను. ప్రాపంచిక పనులు కొనసాగుతూనే ఉంటాయి. అవి ఆగిపోవు. కాని వాటిని కొనసాగిస్తూనే దేవుని స్మరణ హృదయంలో ఉండవలెను. అతని ఆదేశాల పట్ల దృష్టిని కేంద్రీకరించాలి. అతనిని స్మరిస్తూనే ఉండాలి. ఇంకా వారిట్లనిరి. "శరీరమును పోషించు ఒక ఆహారమును మానవుడు వీడి ఆత్మను ఆధ్యాత్మికంగా సంతృప్తిపరుచు మరో ఆహారమును పొందుటయే ఉపవాసముల ఉద్దేశం. కేవలం ఆచారము మేరకు కాక అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఉపవాసముండేవారు అల్లాహ్ తఆలాను కీర్తిన్తూ, న్తుతిన్తూ, న్మరించుటలో నిమగ్నమైవుండవలెను." (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 123)

మీరు ఆకలితో ఉండడం అల్లాహ్ ఉద్దేశం కాదని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెల్పినారు. (సహి బుఖారి, కితాబుల్ సౌమ్, బాబ్ మన్లం యదహు ఖౌలజ్జూరు వ అమల బిహి ఫిసౌమి హదీస్ 1903)

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. మీపై ఉపవాసములు విధిగావింపబడినవి. మొదటి సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మీరు నిష్టాపరతను అవలంభించుటకే విధిగావింపబడినవి. నిష్టాపరత అనగా ఏమిటి?. నిష్టాపరత అనగా మీరు శారీరక, ఆధ్యాత్మిక బలహీనతల నుండి రక్షించుకోవడం. నేను ముందుగా తెల్పినట్లుగా మీరు ఆకలితో ఉండాలని అల్లాహ్ తాలా కోరుకోవడం లేదని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఎప్పటి వరకైతే మీలో ఉపవాసం నిష్టాపరత యొక్క ప్రామాణికమును ఏర్పర్చదో, అనగా ఉపవాసముల ద్వారా మీరు మీ ఆధ్యాత్మిక బలహీనతల, సుగుణాల బలహీనతల నుండి మిమ్ములను మీరు రక్షించుకొనరో అప్పటి వరకు మీ ఉపవాస దీక్ష ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. నిష్టాపరత ప్రామాణికమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఈ విధముగా తెలిపినారు. వారిట్లనిరి.

" నిష్టాపరుడగుటకు తప్పనిసరి విషయమేమనగా, కొన్ని పెద్ద పెద్ద పాపములు అనగా వ్యభిచారము, దొంగతనం, ప్రజల హక్కులను హరించివేయడం, చూపించుట నిమిత్తం, కోపం, చిన్నచూపు, లోభితనం వంటి వాటిని వదిలిపెట్టుటకు పూర్తిగా సిద్ధముగా ఉండవలెను." (అనగా ఈ చెడులను వదిలివేయుటలో పటిష్టముగా ఉండవలెను.) "దుష్టాలవాట్ల నుండి దూరముగా ఉంటూ అందుకు భిన్నముగా సుగుణాలలో ప్రగతి చెందవలెను. ప్రజలతో మృదువుగా వ్యవహరించవలెను. ప్రజలతో మృదువుగా, సంతోషముగా, సానుభూతితో వ్యవహరించవలెను." తమ లక్షణాలను చక్కదిద్దుకోవాలి. వారు (అ) ఇట్లనిరి. " అల్లాహ్ తఆలాతో స్వచ్ఛతతో, విశ్వసనీయతతో వ్యవహరించవలెను." (ఇది కూడ ధార్మికకు ప్రామాణికము. ఆధ్యాత్మికతకు చాలా ముఖ్యము. అల్లాహ్ తాలా పట్ల స్వచ్ఛమైన అభిమానం, స్వచ్ఛమైన విధేయత చూపవలెను.) " సేవల స్థానమును మహ్మూద్ అన్వేషించవలెను. " ( ఇందులో అల్లాహ్ తాలా హక్కులు కూడ వచ్చాయి. దేవుని ఆదేశాలను పాటించుట, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుట, ప్రజలకు సేవ చేయుట, ఇవన్నియు వచ్చినవి. అనగా ఎంత నిస్వార్థముగా సేవ చేయవలెననగా, ప్రజలు స్వయముగా ఇతడు ఎంతో నిస్వార్థముగా దేవుని కోసమే సేవల చేయుచున్నాడని భావించవలెను. ఇందులో వారికి ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండకూడదు. మరల ఇట్లనిరి. "ఈ విషయములతో మానవుడు నిష్టాపరుడనబడును. మరియు ఎవరైతే ఈ విషయాలను అధికముగా కల్గి యుండునో వారే నిజమైన నిష్టాపరుడనబడును. అనగా ఒకవేళ ఒక్కొక్క సుగుణం ఒక్కొక్క వ్యక్తిలో ఉన్నచో, ఎప్పటి వరకైతే వారిలో ఈ సుగుణాలన్ని మమేకం కావో అప్పటి వరకు వారు నిష్టాపరులని అనబడరు. ఇలాంటి వ్యక్తుల కొరకు లా ఖౌఫ్న్ అలైహిం వలా హుం యహజనూన్. (బఖ్రాహ్: 63)" అనగా వారు ఎలాంటి భయం ఉండదు, వారికి ఎలాంటి బాధకు గురికారు. అల్లాహ్ తాలా వారికి ఈ జామీన్‌ను ఇచ్చినాడు. అల్లాహ్ తాలా జామీన్ ఇచ్చినచో ఆ తరువాత వారికి ఏం కావాలి?. " అల్లాహ్ తఆలా ఇటువంటి వ్యక్తులకు పోషకుడగును. అతిడిట్లనెను. *వహువ యతవల్లస్సాహీన్.* (ఆరాఫ్ :197)హదీసులో ఇట్లు గలదు. అల్లాహ్ తఆలా వారు పట్టుకొనుటకు ఉపయోగించే వారి హస్తములగును, వారు చూచే వారి కనులగును, వారు వినే వారి చెవులగును, వారు నడిచే వారి పాదములగును. మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు. నా మిత్రుని పట్ల శత్రుత్వం చూపేవారితో నేను ఇలా అంటాను. రండి నాతో పోరాటంకు సిద్ధముగా ఉండండి. మరొక చోట ఈ విధముగా తెలుపబడెను. ఎవరైన సింహం పిల్లను ఎత్తుకెళ్ళుచున్నచో దాని తల్లి ఎంతో కసిగా ఆ వ్యక్తిపై దాడిచేసినట్లుగా ఎవరైన దేవుని మిత్రునిపై దాడి చేసినచో అల్లాహ్ తాలా కూడ ఎంత వేగంగా దాడి చేయును. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 400-401)

కావున ఉపవాసముల హక్కును నెరవేర్చుతూ వాటి ప్రామాణికస్థాయిని ఈ స్థాయికి చేర్చినచో అప్పుడే ఆ ఉపవాసములు మానవున్ని, ఒక విశ్వాసున్ని, ఒక ముసల్మానుడిని అల్లాహ్ తాలా ధాలు వెనుకకు తీసుకవచ్చును.

ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ఉపవాసములు తప్ప మానవుని ప్రతి కర్మ అతని కొరకే. నా కొరకు మానవుడు ఉపవాసముండును. అల్లాహ్ తాలా మరల ఇట్లనెను. మానవుడు ఉపవాస దీక్షను నా కొరకు పాటించును. స్వచ్ఛమైన విశ్వాసులు కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఉపవాసదీక్షను పాటిస్తారు. మరల ఇట్లనెను. నా కోసం ఉపవాస దీక్షను పాటిస్తున్నప్పుడు నేనే అందుకు అతని ప్రతిఫలమగుదును. నేను కోరిన విధంగా అతనికి ప్రతిఫలమిత్తును. ఉపవాసములు ధాలు

వంటివి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఉపవాసములు రక్షణ కవచము, కావున మీలో ఎవరైనా ఉపవాసము వున్నప్పుడు అశ్లీల మాటలు మాట్లాడకూడదు, దూషించరాదు, ఎవరైనా దూషించినచో లేదా జగడమాడినచో నేను ఉపవాసమున్నాని, నేను ఎలాంటి దూషణలకు పాల్పడనని అతనికి సమాధానము ఇవ్వవలెను. ఈ విషయములు తెలిపిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి పిడికిలో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రాణమున్నదో అతని ప్రమాణముగా తెలుపుచున్నాను. ఉపవాసమున్న వ్యక్తి నోటి వాసన అల్లాహ్ తఆలా దృష్టిలో సుగంధము కంటే ఉత్తమమైనది. అతని నోటి నుండి వెలువడు సువాసన కస్తూరి సువాసన కంటే గొప్పగా ఉండును. ఇంకా వారిట్లనిరి. ఉపవాసమున్న వారి కొరకు రెండు సంతోషములు గలవు. ఒకటి అతడు ఇఫ్తార్ (ఉపవాస దీక్షను వీడుచున్న) సందర్భమున అతను ఆనందపడును. రెండవది ఉపవాసము వలన అతడు తన అల్లాహ్‌ను కలిసినప్పుడు అతను ఆనందపడును. ఎందుకనగా అక్కడ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. నేనే అతనికి ప్రతిఫలమును అవుతాను. నేనే అతనికి ప్రతిఫలమును ఇస్తాను. ఆ విధముగా అల్లాహ్ తాలా అతనికి అసంఖ్యాకమైన ప్రతిఫలమును నొసంగును. అల్లాహ్ కొరకు ఉపవాస దీక్షలను పాటించేవారికి కలిగే ఆనందము వర్ణానాతీతం. (సహీ బుఖారి, కితాబు సౌమ్, బాబ్ హల్ యకూల్, ఇన్ని సాయిమున్, ఇజ అష్తుం హదీస్ 1904)

ఇటువంటి నిష్టాపరత స్థాయిని పొందుటకు ప్రతి ఒక విశ్వాసి ప్రయత్నించవలెను. స్వచ్ఛమైన విశ్వాసి ఈ స్థాయిని పొందుటకు తన ఉపవాస దీక్షను ప్రాపంచిక ప్రయోజనాల నుండి కాపాడుకుంటూ నిస్వార్థముగా పాటించును. అన్ని రకాల ఆధ్యాత్మిక, ప్రవర్తన లోపాల నుండి దూరముండుచు ఉపవాసి తన దినమును గడపుచుండును. అంతేగాని వేము ఉపవాస దీక్షను పాటిస్తున్నాము అని సంతోషపడకూడదు. ప్రపంచములో ఎంతో మంది ఉపవాస దీక్షలను పాటిస్తుంటారు. కాని వారి నమాజ్‌ల ప్రామాణికము ఉండవలసిన విధముగా ఉండదు, వారి ప్రవర్తనలు కూడ సముచితముగా ఉండవు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ నెలలో షైతాన్ బంధించబడును, కట్టివేబడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినను ప్రపంచములో రమజాన్ మాసములో పాపములు, నేరములు ఎందుకు చేయబడుచున్నవి? ఉపవాస వాస్తవమును గ్రహించుచు నిష్టాపరతను పాటించినవారి కొరకు ఉపవాసము రక్షణకవచకంగా మారును, వారే షైతాన్ దాడుల నుండి రక్షించబడుతారు. అసలైన ఈ ఉద్ధేశమును మనము సదా గుర్తుంచుకోవలెను. అలా కానిచో ఇలాంటి వారిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా హెచ్చరించారు. నిశ్చయముగా రమజాన్ మాసంలో స్వర్గద్వారాములు తెరుచుకోబడుతాయి, నరక ద్వారాలు మూసివేయబడుతాయి. షైతాన్‌ను గొలుసులతో బంధించడం జరగుతుంది. (సహి బుఖారి కితాబు స్సియామ్, బాబ్ ఫజల్ షహరు రమజాన్ హదీస్ 1079)

అయినా కూడ ఎవరైనా రమజాన్ పొందినను క్షమించబడనిచో మరెప్పుడు క్షమించబడును. అనే విషయంను తెల్పుచూ ఆ వ్యక్తిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించిరి.

(సునన్ త్రిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ రఘమ్ అన్ఫు రజులు జికరత్ .. హదీస్ 3545)

ఈ విషయాన్ని హుజూర్ (స) మనకు నచ్చజెప్పడం జరిగింది. ముసల్మానుగా పిలువబడే వారికి తెలుపడం జరిగింది. ఎవరినైతే అల్లాహ్ తాలా ఉపవాస దీక్షను పాటించమని, ఈ రోజులలో నీవు కేవలం దేవున్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించమని, తమ ప్రవర్తనల సరళి ప్రామాణికమును అధిరోహించుటకు ప్రయత్నించమని ఆదేశించిన వారికి కూడ హుజూర్ (స) నచ్చజెప్పడం జరిగింది. ఒకవేళ అలా ప్రయత్నించనిచో రమజాన్ రావడం, షైతాన్ బంధించబడడం, స్వర్గద్వారాములు తెరువబడడం, నరక ద్వారములు మూసివేయబడడం వంటి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవు. ఈ హెచ్చరిక ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయడం జరిగింది. హుజూర్ (స) ఇలా హెచ్చరించినారు. అల్లాహ్ తఆలా ఇంతటి విశాల కరుణ కురిపించినను క్షమించబడక పోయినచో మరెప్పుడు క్షమించబడుతారు?. కావున మనము సంతోషముతో రమజాన్ వచ్చినదని ఉపవాసముల పట్ల శుభాకాంక్షలు మాత్రమే తెలుపుకొనుట వరకే పరిమితం కాకుండా రమజాన్ ఉపవాసముల ఏ ఉద్దేశమును అల్లాహ్ తఆలా తెలిపినాడో దానిని పొందుటకు ప్రయత్నించుచున్నామా? లేదా? అని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మనందరిని మన్నించి, క్షమించుగాక!.

ఏ ఏ పరిస్థితులలో మీరు ఉపవాసముండకూడదో కూడ తరువాతి సూక్తిలో అల్లాహ్ తఆలా తెలిపెను. కాని ఈ మినహాయింపు ఇవ్వడానికి ముందు అల్లాహ్ తాలా మరో విషయాన్ని కూడ తెల్పినాడు. అదేమనగా, ఉపవాసదీక్షకులకు నేనే స్వయముగా ప్రతిఫలమును, వారి మన్నింపుకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేస్తున్నాను. అలాంటప్పుడు మనం ఉపవాసదీక్షను పాటిస్తూ ఎంతో పెద్ద త్యాగం చేయుచున్నామని, అందుకే అల్లాహ్ తాలా కరుణా, మన్నింపు, దయాపూరిత దుప్పటి మనపై కప్పినాడని మనం ఎన్నడు భావించకూడదు. నిశ్చయముగా అల్లాహ్ తాలా కరుణా, అతని దయా విశాలమైనది. అయినా కూడ మనది ఏదో అసాధారణమైన త్యాగం కాదు. సహరి భుజించునప్పుడు కూడ మనం కడుపు నిండా తింటాము, ఇఫ్తారి భుజించునప్పుడు కూడ ప్రతి ఒక్కరి తమకు ఇష్టమైన ఆహారమును తీసుకొనును. పైగా ఇది ఏదో శాశ్వతమైన త్యాగము కూడ కాదు గదా!. సంవత్సరము మొత్తం మీద ఇవి కొన్ని రోజులు మాత్రమే. కొందరు ఉపవాస దీక్షను పాటిస్తూ ఎంతో గర్వముగా మేము ఉపవాసములు ఉన్నాము అని చెప్పుకుంటారు. అలా చెప్పుకోదగినంత పెద్ద త్యాగమేమి ఇది కాదు. వాస్తవానికి స్వచ్ఛమైన విశ్వాసి పెద్ద పెద్ద త్యాగాలు చేసి కూడ దానిని గూర్చి చెప్పుకోకుండా అల్లాహ్ తాలా ఎప్పుడు, ఏ విధముగా తన ఇష్టమును వ్యక్తపర్చునో అని భయపడుతుంటాడు. మొత్తానికి ఇవి లెక్కించబడిన కొన్ని రోజులే అని అల్లాహ్ తాలా తెల్పినాడు. సంవత్సరములో ఉన్న రోజులన్నింటిలో 12వ శాతం మాత్రమే. కావున మీరు చేస్తున్న ఈ కార్యము గొప్ప త్యాగమేమి కాదు. మరల ఇట్లనిరి. ఈ లెక్కించబడిన కొన్ని దినములలో కూడ అల్లాహ్ తాలా తన కరుణను మీపై కురిపించుచునన్నాడు. ఒకవేళ మీరు అనారోగ్యానికి గురైనచో లేదా ప్రయాణములో వున్నచో ఈ రోజులలో ఉపవాస వ్రతము పాటించని అవసరం లేదని అనుమతించి అల్లాహ్ తఆలా మిమ్ములను కరుణించెను. కాని విడిచిపెట్టిన ఈ ఉపవాసములను సంవత్సరంలోని మిగతా రోజులలో పూర్తి చేయవలసిన అవసరమున్నది. శాశ్వత రోగులు అయినచో, ఎలాంటి సాకులు చూపకున్నచో పైగా ఉపవాసము వుండకూడదని వైద్యుడు సూచించినచో వారు తమ శక్తి సామార్థ్యములకు అనుగుణముగా ఒక బీదవానికి అన్నదానం చేయవలెను. శక్తి సామార్థ్యము అనగా ఒకవేళ ఎవరైన జీవితంను ఇతరులిచ్చే ధాన ధర్మాలపై కొనసాగిస్తున్నచో అట్టివారికి అన్నదానం చేయు స్థోమత లేకున్నచో వారిపై ఎలాంటి పాపం లేదు. కాని మిగిలిన వారందరు తాము భుజించే ఆహారమునకు అనుగుణముగా ఒక

బీదవానికి అన్నదానం చేయవలెను. ఒకవేళ అతనికి ఎక్కువ సామర్థ్యమున్నచో అలాంటి వారు ఫిదియా కూడ ఇవ్వవచ్చును, ఆ తరువాత కాలంలో తప్పిపోయినా ఉపవాసములను పూర్తి చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లు తెల్పిరి. “ అల్లాహ్ తాలా ఏ వ్యక్తిని కూడ అతని శక్తి సామర్థ్యంలను మించి పరీక్షించడు. అతని శక్తికి అనుగుణముగానే.” మరల వారిట్లు తెల్పిరి. ఎంత శక్తి ఉన్నదో, ఎంత స్థోమత ఉన్నదో, అందుకు అనుగుణముగానే తాను భుజించునట్టి ఆహారమును బట్టి పరీక్షించును. “ గడిచిన ఉపవాసములకు పరిహారంగా ఫిదియానిచ్చి రాబోవు ఉపవాసములను పూర్తిగా కొనసాగించెదను అని ప్రతిజ్ఞ చేయవలెను.” (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 350).

మరల వారు (అ) ఇట్లనిరి. “ఒక సారి ఈ పరిహారము ఎందుకు నిర్ణయించబడినదని నాకు ఆలోచన కలిగెను. దేవుని అనుగ్రహం పొందుటకై నిర్ణయించబడింది. దీని ద్వారా ఉపవాసముండే అనుగ్రహము లభించునని నాకు తెలిసినది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తఆలా తీవ్ర జ్వరమున్న రోగికి కూడ ఉపవాసముండే అనుగ్రహము కల్పించగలడు. టి.బి.రోగికి కూడ ఆరోగ్యము ప్రసాదించవచ్చును. అతనికి ఆరోగ్యమును ప్రసాదించును, ఫలితముగా అతడు ఉపవాసదీక్షను పాటించును. మరల వారిట్లనిరి. శక్తి లభించుటకే పరిహారము నిర్ణయించబడెను. ఇది అల్లాహ్ తఆలా దయతో మాత్రమే లభించును. మరల వారిట్లు తెల్పిరి. నా వద్ద ఒక ఉత్తమమైన విధానం గలదు. మానవుడు ఈ విధముగా దుఆ చేయవలెను. ఓ అల్లాహ్! ఇది నీ యొక్క శుభప్రదమైన మాసము. నేను ఈ మాసం నుండి నిష్క్రమించబడుచున్నాను. వచ్చే సంవత్సరము వరకు జీవించి ఉంటానో, ఉండనో నాకు తెలియదు. లేదా నాతో తప్పి పోయిన ఉపవాసములను నేను పూర్తి చేయగలనో? లేదో?జ (అందుకు నాకు ఆరోగ్యము అనుకూలించవచ్చును, అనుకూలించక పోవచ్చును). కావున నాకు ఇప్పుడే అవకాశంను కల్పించుము. అని దుఆ చేయవలెను. మరల వారిట్లనిరి. ఈ విధముగా మానవుడు దుఆ చేసి అల్లాహ్ తాలా నుండి అనుగ్రహమును పొందును. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 258)

కావున తాత్కాలికముగా అనారోగ్యమునకు గురి అయినవారు కూడ ఫిదియా చెల్లించవచ్చును. ప్రయాణం ముగిసిన తరువాత, ఆరోగ్యం అనుకూలించిన తరువాత తప్పిపోయిన ఉపవాసములను తప్పకుండా పూర్తి చేయవలెను. ఈ రెండు విషయాలు ఈ ఉపదేశం ద్వారా నిరూపితమవుచున్నవి. మరల వారిట్లనిరి. ఆరోగ్యముగా ఉంటూ ఉపవాసముండే శక్తిని పొందినవారు కూడ ఫిదియా చెల్లించినచో సరిపోవునని భావించుట దుష్ట ఆచారమునకు అవకాశమిచ్చుటగును. కేవలం రమజాన్ మాసంనకు ముందు అనుకోకుండా అనారోగ్యమునకు గురైనవారు, రమజాన్ తరువాత అరోగ్యవంతులైనచో తప్పిపోయిన ఉపవాసములను పూర్తి చేయుదుమని సంకల్పించువారు ఫిదియా చెల్లించవచ్చును. కాని రమాజాన్ మాసంలో కూడ ఆరోగ్యముగా ఉంటూ, ఆ తరువాత కూడ ఆరోగ్యముగా ఉంటూ, రమజాన్ మాసపు ఉపవాసములను పాటించకుండా కేవలం ఫిదియా ఇచ్చినచో చాలునని భావించువారు దుష్ట ఆచారమునకు తెరతీసినవారగుదురు. అనవసరముగా తప్పుడు దారులను తెరవడం అనబడును. దురాచారములను సృష్టించినవారగుదురు. రమజాన్‌లో ఫిదియా చెల్లించినను రమజాన్ తరువాత తప్పకుండా ఉపవాసములను పూర్తి చేయవలెను. సంవత్సరము మధ్యలో ఎప్పుడైన పూర్తి చేయవచ్చును. మరల ఇట్లనిరి. కాని శాశ్వత అనారోగ్యులు అనగా పాలు త్రాగించు తల్లులు, బాలింతలు ఇలాంటి వారిపై నుండి సంవత్సరము గడిచిపోతుంది కావున వీరు కేవలం ఫిదియా చెల్లించినచో సరిపోవును. కాని ఫిదియా చెల్లించడమే కాకుండా వారు ఈ మాసంలో ఇతర ఆరాధనలను, ప్రార్థనలు, దైవ నర్మణలో పాల్గొంటు ఇతర సత్కార్యములను తప్పకుండ కొనసాగించవలెను. అంతేగాని ఫిదియా చెల్లించినాము కదా ఇక మాకు అన్నింటి నుండి మినహాయింపు లభించినది అని భావించుట సరి కాదు. ఒకవేళ ఉపవాసములను పాటించలేని స్థితిలో ఉండి, ఫిదియా చెల్లించి, ఇతర సత్కార్యములను కొనసాగిస్తూ ఉన్నచో వారుకూడ రమజాన్ మాసం అనుగ్రహాలను పొందినవారగుదరు. అంతేగాని ఫిదియా ఇచ్చినంత మాత్రమున నమాజ్‌లను విడిచి, సత్కార్యములను వదిలి ఉన్నచో ఆ ఫిదియా విశ్వాసిగా మార్చదు. స్వచ్ఛమైన విశ్వాసిగా తీర్చిదిద్దదు. రమజాన్ శుభములలో భాగస్వాములను చేయదు. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 433)

ఇది అనవసరమైన అనుమతి. తప్పుడు ఆచారములకు ఆస్కారమిచ్చుటగును. రమజాన్‌లో పరిహారము ఇచ్చినను రమజాన్ తర్వాత ఉపవాసములుండుట తప్పనిసరి. సంవత్సరములో ఎప్పుడైనా వుండచ్చును. కాని శాశ్వత రోగులు, స్థన్యమిచ్చు బాలింతలు, గర్భిణిలు ఇదే స్థితిలో సంవత్సరము గడిచినచో పరిహారము ఇచ్చుటయే సరిపోవును. పరిహారముతో ఈ నెలలో ప్రార్థనలు, దైవస్మరణ, ఇతర సత్కార్యములను కొనసాగించుట అనివార్యము. పరిహారము ఇచ్చినందున మేము ఇతరత్రా అన్ని రకాల ప్రార్థనలు, ఆరాధనతో విముక్తి పొందినామని భావించరాదు.

మరల అల్లాహ్ తాలా ఈ సూక్తిలో ఈ విధముగా తెల్పినాడు. వినయ విధేయతతో నీవు ఆచరించు సత్కార్యము, నీ మనస్సు అడ్డుకున్నను కేవలం అల్లాహ్ ఆదేశాను సారం కోసం ఆచరించినచో అందుకు అల్లాహ్ తాలా ఉత్తమమైన ప్రతిఫలమును అందించును. కొందరి దృష్టిలో ఫమన్ తతవ్వహాకు ఇలాంటి అర్థమే గలదు. అనగా ఏదేని సత్కార్యమును నీవు నఫిలి విధానముగా చేసినను అది నీకు ప్రయోజనమును చేకూర్చును. ఇందులో రెండు రకాల అర్థములు గలవు. అనగా నఫిలి విధానముగా ఎక్కువ ఫిదియను చెల్లించడం, లేదా ఒక పేదవానికి బదులు ఇరువురు పేదవారికి అన్నదానం చేయడం. ఈ రోజు ఏదో ఒక కారణంతో ఉపవాసం పాటించలేదు, కాని తరువాత రోజులలో పాటిస్తానని సంకల్పించుకున్నను ఫిదియా చెల్లించినచో అది అధిక పుణ్యమనబడును. అల్లాహ్ తాలా ఇలా తెలిపినాడు. ఇలా చేసినచో మీకు చాలా మంచిది. ఎందుకనగా అల్లాహ్ తాలా మీకు సత్కార్యముల ప్రతిఫలములను అందించును. వారు తమపై భారం వేసుకొని చేసినను, సంతోషంగా చేసినను, లేదా నఫిలి ప్రతిఫలం కోసం చేసినను వారికి ప్రతిఫలం అందును. ఈ సూక్తి చివరిలో అల్లాహ్ తాలా మరల ఈవిధముగా తెల్పినాడు. ఉపవాసం ఉండడం మీకు అన్ని విధాలుగా శ్రేయస్కరం, ప్రయోజనకరం.

మరల తరువాత సూక్తిలో అల్లాహ్ తాలా ఈవిధముగా తెల్పుచున్నాడు. ఈ మాసంలో మేము ఖుర్‌ఆన్‌ను అవతరింపజేశాము. అది మీకు మార్గదర్శనం. ఎంతో స్పష్టమైన ఆధారములను, సంకేతములను తనలో కల్గి ఉంది.

కావున పవిత్ర ఖుర్‌ఆన్‌నకు రమజాన్ మాసముతో ఒక ప్రత్యేక అనుబంధమున్నది. ఈ మాసములో ఉపవాసములతో పాటు దీనిని పఠించుట, దీని గురించి గ్రహించుట, దీని ఆదేశములను అన్వేషించి వాటిని ఆచరించుటకు ప్రయత్నించవలెను, తద్వారా మనము అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించిన వారమై, రమజాన్ ఉపవాసములతో నిజమైన రీతిలో ప్రయోజనము పొందగలము. ప్రతి ఒక్కరు పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క

నిగూఢ అర్థములను అర్థం చేసుకోలేరు. అందుకోసము ఖుర్ఆన్ పఠనము చేస్తూ, అనువాదమును చదువుతూ లేదా జమాఅత్ ద్వారా ఎక్కడెక్కడి మస్‌జిదులలో దర్స్ (పాఠము) ఏర్పాట్లు చేయబడినవో వాటిలో పాల్గొని వాటిచే లబ్ధి పొందుటకు ప్రయత్నించవలెను. ఇదే విధంగా ఎమ్.టి.ఏ. ద్వారా కూడ దర్స్ ప్రసారమగుచున్నది. కావున దాని నుండి కూడ ప్రయోజనం పొందవచ్చును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మహుల్లాతాలా దర్స్ కార్యక్రమాలు ప్రసారమవుచున్నాయి. ఈ మాసంలో అధికముగా పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆదేశించినారు. ఖుర్ఆన్ కరీంను పఠించుట వైపు, ఖుర్ఆన్ కరీంను అర్థం చేసుకొనుట వైపు సాధారణ రోజులలో కూడ అహ్మదీయులకు చాలా శ్రద్ధ ఉండాలి. కాని రమజాన్ మాసంలో ఇటు వైపు ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చాలి. అలా కాకుండా కేవలం ఉపవాస దీక్షను పాటించడం ఎలాంటి ప్రయోజనంను కల్పించదు. ఈ మాసంలో పవిత్ర ఖుర్ఆన్ అవతరించబడింది అనే విషయాన్ని అల్లాహ్ తాలా ఈమాసంను ఉద్దేశించి తెలుపడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ విషయం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చడం జరిగింది. నేటి కాలంలో మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యున్ని విశ్వసించు భాగ్యం లభించినది. ఇందుకు మనం ఎంతో అదృష్టవంతులం. వారు మనకు పవిత్ర ఖుర్ఆన్ యొక్క భావాలను, విశ్లేషణలను, అర్థాలను నూతన ఒరవడిలో వివరించడం జరిగింది. అంతేగాకా వాటిపై ఆచరిస్తూ, పవిత్ర ఖుర్ఆన్‌ను గౌరవిస్తూ, పవిత్ర ఖుర్ఆన్‌ను పఠిస్తూ, దానిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలని వారు(అ) సూచించడం జరిగింది. అంతేగాకా మీరు ఎంతో శ్రద్ధతో దానిని చదువుచూ, దానిపై ఆచరించవలెనని కూడ తెలుపడం జరిగింది. తమలో ఒక ప్రత్యేక మార్పును ఏర్పర్చుకోవాలని కూడ సూచించడం జరిగింది. ఈ క్రమంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును ఒక సందర్భములో వివరిస్తూ ఇలా తెల్పినారు.

"ప్రాపంచిక విద్య మరియు ఖుర్ఆన్ విద్యను పొందుటలో చాలా వ్యత్యాసం గలదు." అనగా ప్రాపంచిక విద్యలో పవిత్ర ఖుర్ఆన్ విద్యలో చాలా వ్యత్యాసం గలదు. "ప్రాపంచిక విద్యను, నామమాత్రపు విద్యను అభ్యసించుటకు ధార్మికత నబంధన అవసరం లేదు." అరబి వ్యాకరణం, తత్వజ్ఞానం, సామాజికం, జోతిష్యం, వైద్యం వంటి విద్యలను అభ్యసించుటకు ధార్మికత అవసరం లేదు. వారు నమాజ్‌ను క్రమం తప్పకుండా సలుపాలని, ఉపవాసములను కొనసాగించాలని నిబంధన లేదు. ఇది చాలా గొప్ప విషయం. ఖుర్ఆన్ కరీంను అర్థం చేసుకోవడం కోసం ఉపవాసములను కూడ పాటించవలెను. ప్రార్థనలు కూడ తప్పనిసరిగా సలుపవలెను. క్రమం తప్పకుండా నమాజ్‌లను కూడ సలుపవలెను. ధార్మికతలో కూడ అభివృద్ధి చెందవలెను. మరల ఇట్లనిరి. "ప్రాపంచిక విద్యలు అభ్యసించు వారు నమాజ్‌లు, ఉపవాసములను పాటించవలసిన అవసరం లేదు. దేవుని ఆజ్ఞాపాలను, నిషేదాలను దృష్టిలో ఉంచుకోవాలని లేదు. ఇవి అల్లాహ్ తాలా ఆదేశములు. వేటిని పాటించవలెనని అల్లాహ్ తాలా ఆదేశించినాడో వాటిని పాటించవలెను, వేటిని పాటించకూడదని ఆదేశించినాడో వాటిని పాటించకూడదు. వీటన్నింటిని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. వీటి ఆచరణ సాధారణ ప్రజానీకానికి తప్పనిసరి కాకున్నను ఖుర్ఆన్ విద్యనభ్యసించువారు తప్పకుండా పాటించాలి. ప్రాపంచిక విద్యనభ్యసించుటకు ఇవి తప్పని సరి కావు, కాని ఖుర్ఆన్ విద్యనభ్యసించుటకు ఇవి తప్పనిసరి. ఆ విద్యను పొందుటకు తప్పనిసరిగా దేవుడు పాటించమని ఆదేశించినవాటిని, పాటించకూడదని ఆదేశించనవాటిని తప్పకుండా దృష్టి యందుంచుకోవాలి. మరల వారు (అ) ఇట్లనిరి. "మీ ప్రతి కర్మను, ప్రతి వాక్యమును అల్లాహ్ తాలా వివేకవంతమైన ఆదేశాలకు అనుగుణముగా ఉండునట్లు చూసుకొనుము." కొన్ని సార్లు ప్రాపంచిక విద్యనభ్యసించువారు. నైపుణ్యం గలవారు కూడ నాస్తికులుగా, పిచ్చివాళ్ళుగా మారి అన్ని రకాల చెడులకు బానిసలవడంను కూడ చూస్తుంటాము. మరల ఇట్లనిరి." నేడు ప్రపంచము ముందు ఒక అద్భుతమైన ఉదాహరణ గలదు. యూరప్ మరియు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు ప్రాపంచిక పరమైన విద్యరంగంలో ఎన్నో రెట్లు అభివృద్ధి చెంది, ప్రతిరోజు నూతన పరిశోదనలు జరుపుతున్నప్పటికి వారి ఆధ్యాత్మిక, ప్రవర్తల పరిస్థితులు చాలా సిగ్గుమాలినట్లుగా ఉన్నవి." పూర్వకన్న ఎక్కువగా నేటి కాలంలో స్వతంత్రము పేరుతో రోజు రోజుకు వారి ప్రవర్తన స్థితి పడిపోవడంను మనము చూస్తునే ఉన్నాము. మరల ఇట్లనిరి. "లండన్ పార్కులలో, ఫారిస్ హొటల్స్‌లో జరుగుచున్న సంఘటణలను కథనాలుగా ప్రచురిస్తూన్న విషయంను గూర్చి మనము ఇక్కడ చర్చించలేని విధముగా గలవు. కాని పరలోక జ్ఞానమును గూర్చి, పవిత్ర ఖుర్ఆన్ అంతరంగములను గూర్చి తెలుసుకొనుటకు ధార్మికత మొదటి నిబంధన. కాని ప్రాపంచిక విద్యకు ప్రాయశ్చిత్తము అక్కరలేదు. అనగా స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము అవసరం లేదు. మానవుడు పూర్తి విధేయతతో, నిష్టాపరతతో, భయంతో, భక్తితో, అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించనంత వరకు, అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోనంత వరకు, అల్లాహ్ కోపం, ప్రతాపానికి భీతిల్లి కృతజ్ఞతతో అతనివైపు మ్రొగ్గుచూపనిదే ఖుర్ఆన్ విద్యల ధ్వారములు తెరుచుకోవు. పైగా ఆత్మకు అభిరుచి, ఆనందంను అందించి పోషించునట్టి శక్తులు, సామార్థ్యములు అతనికి ఖుర్ఆన్ ద్వారా లభించవు."

కావున ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకొనుటకు ధార్మికత చాలా ముఖ్యం. మరల వారిట్లు తెల్పిరి. " పవిత్ర ఖుర్ఆన్ దేవుని గ్రంథము. దాని విద్యలు దేవుని చేతిలోనే గలవు. కావున వాటిని పొందుటకు ధార్మిక ఒక నిచ్చెనవలే ఉపయోగపడును." ధార్మికత నిచ్చెన వంటింది. ఆ నిచ్చెనను వేసినప్పుడు, ధార్మికత అనబడే నిచ్చెనను వేసినప్పుడు ఖుర్ఆన్ బోధనల అవగాహన కలుగును. మరల ఇట్లనిరి. "అలాంటప్పుడు అవిశ్వాసుడు, దుష్టుడు, దుర్మార్గుడు, ప్రాపంచిక భోగభాగ్యాలకు బానిసగా మారినటువంటి వ్యక్తులు వాటి నుండి ఎందుకు దూరం చేయబడరు?.







అందుకే ఒక ముసల్మానుడు ముసల్మానుడిగా పిలువబడుచూ, అతనికి అరబి వ్యాకరణం వచ్చినను, అర్థాలు, తాత్పర్యాలు తెలిసినను, ప్రపంచరీత్యా ఎంతో గొప్ప పండితుడు అని పేరు గాంచినను, ప్రపంచములో చాలా చక్కగా మాట్లాడగల వాకుచాతుర్యం గలవాడైనను, అన్ని రకాల విద్యలు అతనికి వచ్చినను ఒకవేళ అతడు ఆత్మశుద్ధి చేసుకొననిచో పవిత్ర ఖుర్ఆన్ బోధనల నుండి అతనికి ఏ మాత్రం భాగం లభించదు. నేడు అందరు ప్రాపంచిక విద్య వైపు పరుగెత్తడంను మనము గమనిస్తూనే ఉన్నాను. పశ్చిమ దేశాలు తమ నూతన పరిశోధనలు, ఉత్పత్తుల ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యంలో ముంచిపడేస్తుంది. ముసల్మానులు కూడ తమ అభివృద్ధి కొరకు ఏదేని మార్గమును ఎంచుకున్నచో అది దురదుష్టవశాత్తు పశ్చిమ దేశాలలో నివసించే ప్రజలను తమ ఆదర్శమూర్తులుగా ఎంచుకున్నారు. ప్రపంచం వైపు మ్రొగ్గుచూపారు. ఈ ప్రాపంచిక అభివృద్ధిని సర్వస్వమని భావించసాగారు. మరల ఇట్లనిరి. ఇది నూతన అధ్యాయణం ప్రారంభిస్తున్నటు వంటి ముసల్మానుల పరిస్థితి. పూర్వకాలపు ముసల్మానులు అనబడేవారు, తమకు తాము ధార్మిక రక్షకులుగా ప్రకటించుకునే వారు, వారు వారి జీవితం మొత్తంలో ఏదైన సాధించారా? అని చూసినచో కేవలం అరబి వ్యాకరణంను ఆధారము చేసుకొని వాదించుకోవడం, వ్యాకరణపు చిక్కులలో చిక్కుక పోవడం తప్ప వారు సాధించినది ఏమియులేదు. చివరికి జ్వాలీన్ అనే పదములోనే అనగా వ్యాకరణం ఏమి చెబుతుంది?, ఏ విధముగా పదాన్ని ఉచ్చారించాలి? అనే విషయంలోనే తమ జీవితాలను నాశనం చేసుకున్నారు. అంతేగాని పవిత్ర ఖుర్ఆన్ వైపు ఏ మాత్రం శ్రద్ధ చూపలేదు. అలా ఎందుకు కాదు, వారు వాస్తవానికి తమ ఆత్మను శుద్ధి చేసుకోలేదు. కావున మరల వారిట్లనిరి. అహ్మదీయులు ఈ విషయాలను క్షుణ్ణముగా పరిశీలించవలెను. కేవలం ప్రాపంచిక విద్యలో లీనమైపోకుము, ఖుర్ఆన్ కరీం బోధనలను కూడ నేర్చుకొనుటకు ప్రయత్నించుము."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 425-427)

మరొక సందర్భములో ఒక వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను ఏ విధముగా పఠించాలి? అని హుజూర్ (అ)ను ప్రశ్నించగా, హుజూర్ (అ) ఈ విధముగా సమాధానమిచ్చిరి. " పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థం చేసుకొంటూ, గ్రహించుకొంటూ, పరిశీలన దృష్టితో పఠించవలెను. రుబ్బ ఖారిన్ యల్ అనుల్ ఖుర్ఆన్ అని హదీస్ షరీఫ్‌లో పేర్కొనడం జరిగింది. అనగా ఎందరో ఖుర్ఆన్ పఠణం చేయువారి ఖుర్ఆన్ శపిస్తుంది. ఖుర్ఆన్ పఠించి అందుకు అనుగుణముగా ఆచరించని వ్యక్తిని ఖుర్ఆన్ శపిస్తుంది. పారయణం చేయునప్పుడు కరుణాప్రపూర్ణ సూక్తిని చదివినప్పుడు అక్కడ అల్లాహ్ తాలాతో కరుణను వేడుకోవలెను. అదే విధముగా ఖుర్ఆన్ పారయణ సమయంలో శిక్షను గూర్చిన సూక్తి వచ్చినచో అక్కడ అల్లాహ్ తాలా శిక్ష నుండి కాపాడమని దేవునితో దుఆ చేసుకోవలెను.'' ప్రాయశ్చిత్తము చేసుకొంటూ, పాశ్చాత్యాపము చెందవలెను." శ్రద్ధతో, భక్తితో పఠించవలెను, అందుకు అనుగుణముగా ఆచరించవలెను." (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 199-200)

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

ఇది పవిత్ర ఖుర్ఆన్ పఠించు విధానం. ఈ మాసంలో మనకు పవిత్ర ఖుర్ఆన్ పఠనం వైపు శ్రద్ధ కల్గుతుంది కావున మనము కూడ ఈ విధమగా శ్రద్ధతో, అర్థం చేసుకుంటూ పఠించుటకు ప్రయత్నించాలి. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:

"మీరు జాగరుకులుగా ఉండుడు. దేవుని బోధనలు, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శకాలకు భిన్నముగా మీరు ఒక్క అడుగు కూడ వేయకుము. నేను మీకు తెల్పునిజమేమనగా, ఎవరైతే పవిత్ర ఖుర్ఆన్ యొక్క 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమును ఆచరించకున్నను అతడు మోక్ష ద్వారమును తన చేతుల ద్వారా తనపై మూసుకున్న వాడగును. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్షమార్గమును ఖుర్ఆన్ చూపినది. మిగితావన్ని ప్రతిరూపాలే. అందుకే మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో పఠించుము. దానిని అమితముగా ప్రేమించుము. ఇతరులెవరిని ప్రేమించనంతగా ప్రేమించుము. ఎందుకనగా అల్లాహ్ తాలా స్వయముగా నాతో అల్ ఖైరు కుల్లుహూ ఫిల్ ఖుర్ఆన్ అని చెప్పడం జరిగింది. అనగా లాభములన్నియు ఖుర్ఆన్‌లోనే గలవు. ఇదే సత్యం. ఖుర్ఆన్‌పై మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారణకరం. మీ విజయాలన్నింటికి, మోక్షానికి మూల చెలిమ ఖుర్ఆన్ మాత్రమే. ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడని మీ ఏ ధార్మిక ఆంశం అంటూ లేదు. ప్రళయ దినమున మీ విశ్వాసాన్ని బలపర్చునది, తిరస్కరించునది ఖుర్ఆన్ మాత్రమే. మీకు ఆకాశం క్రింది ప్రత్యక్షముగా మార్గదర్శనం చేయుటకు ఖుర్ఆన్ గాకుండా మరే గ్రంథము సరైనది లేదు. ఖుర్ఆన్ వంటి అమూల్యమైన గ్రంథమును అవతరింపజేసి అల్లాహ్ తాలా మీపై ఎనలేని ఉపకారం చేశాడు. మీపై చదువి వినిపించిన ఈ ఖుర్ఆన్‌ను క్రైస్తవులపై చదువి వినిపించినచో వారు ఎన్నడు నాశనమయ్యేవారు కాదని నేను మీకు ఖచ్చితముగా తెల్పుచున్నాను. ఒకవేళ తౌరాత్ కు బదులుగా యూదులకు మీకు అనుగ్రహించినటు వంటి ఈ అనుగ్రహములను, మార్గదర్శకములను అనుగ్రహించినచో వారిలో కొందరు ప్రళయదినమును తిరస్కరించేవారు కారు. కావున మీకు అనుగ్రహించబడిన అనుగ్రహమును గౌరవించుము. ఇది చాలా ప్రియమైన అనుగ్రహము. ఎంతో విలువైన సంపద. ఒకవేళ ఖుర్ఆన్ అవతరించకున్నచో ఈ ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసం ముద్దవలే ఉండేది. ఖుర్ఆన్ మార్గదర్శకం ముందు ఇతర మార్గదర్శకాలన్నియు నిరాధారమైనవే."

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-27)

కావున ఖుర్ఆన్ కరీంను చదువుట వైపు, అర్థం చేసుకొనుటకు, ఖుర్ఆన్ చూపించిన మార్గదర్శకాల కనుగుణముగా నడుచుకొనుటకు మనము ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చవలసిన అవసరం ఎంతైనా గలదు. రమజాన్ మాసంలో అనేకులకు ఇటు వైపు శ్రద్ధ కలుగుతుంది. కావున తరువాత రోజులలో కూడ ఈ అలవాటును జీవిత భాగంగా మలుచుకోవలెను. రమజాన్ మాసంలో ప్రత్యేకించి ఖుర్ఆన్ మజీద్‌ను పఠించాలని అల్లాహ్ తాలా విశ్వాసులను ఆదేశించెను. కావున ఈ మాసంలో ఒక ప్రత్యేక శ్రద్ధతో మనం ఖుర్ఆన్‌ను పఠించినచో ఈ శ్రద్ధను తదుపరి

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

దినములలో కూడ కొనసాగించవచ్చును. అలా కానిచో రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్‌ను పఠించమని అల్లాహ్ తాలా విశ్వాసులకు చేసిన ఆదేశమునకు అర్థముండదు. పరంపరముగా సత్కార్యములను కొనసాగించుచు కూడ మరల అన్వేషించువారే విశ్వాసులనబడుదరు. ఈ గొప్ప ఆదేశమును అల్లాహ్ తాలా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మన వరకు అందించెను. కావున ఈ ఆదేశమును మనము మన మార్గదర్శనమునకు మూలముగా మార్చుకొనుటకు పూర్తిగా ప్రయత్నించవలెను.

తదుపరి సూక్తిలో మరల ఈ విధముగా ఆదేశించబడెను. ఉపవాసదీక్షను తప్పకుండా పాటించవలెను. అనారోగ్యముతో ఉన్నవారి, ప్రయాణంలో ఉన్నవారి తప్పిపోయిన ఉపవాసాలను వారు తదుపరి దినములలో పూర్తి చేయవలెను. కేవలం ఫిదియా చెల్లించినంత మాత్రమున మీకు పూర్తి మినహాయింపు ఉండదు. ప్రయాణంలో, అనారోగ్యముగా ఉన్నప్పుడు ఉపవాసముల నుండి మీకు మినహాయింపు ఇచ్చి అల్లాహ్ తాలా మీపై చాలా పెద్ద ఉపకారం చేసినాడు. ఎందుదుకనగా అల్లాహ్ తాలా తన దాసులను ఇబ్బందులకు గురి చేయాలని చూడడు. ఉపవాసముల రోజులలో ప్రత్యేంగా అల్లాహ్ తఆలా వైభవమును తెలుపాలని, దైవస్మరణ చేయాలని, తమ రోజులను ఆరాధనలో గడపాలని, మీ మార్గదర్శనము కొరకు అల్లాహ్ తఆలా ఒక అద్భుత, గొప్ప, సంక్షిప్త, సంపూర్ణ గ్రంధము అందించినందుకు కృతజ్ఞతలు తెలుపాలని సూచించెను. అనంతరం ఇంకో సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. నా దాసులు నన్ను అన్వేషించుచు నా గురించి అడుగుతారు. రమజాన్ మాసములో ఈ అన్వేషణను వేగవంతం చేస్తారు. కావున నేను వారికి సమీపములోనే వున్నాను. వారి పిలుపును వింటున్నాను. వారు స్వచ్ఛతతో నన్ను అడిగినచో నేను ఆమోదిస్తాను. కాని దుఆ ఆమోదము కొరకు దుఆ చేయువాడు నా మాట కూడ వినవలెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. కావున మొదట మన సంస్కరణ చేసుకోవలెను. మన సంస్కరణకు మనము ప్రయత్నించుచు దుఆ కూడ చేయవలెను. అప్పుడు అల్లాహ్ తఆలా మన సంతృప్తి, సంతోషమునకు పరిస్థితులను చక్కదిద్దును.

జమాఅత్ కొరకు ఈ రోజులలో ప్రత్యేకంగా దుఆ చేయగలరు. అహ్మదియ్య జమాఅత్ శత్రువుల కుట్రలను అల్లాహ్ తఆలా వారిపైనే త్రిప్పికొట్టుగాక! ముస్లిం సమాజము కొరకు కూడ దుఆ చేయగలరు. వారు పరస్పరం హతమార్చుకొనకుండా అల్లాహ్ తఆలా వారిని హింస నుండి రక్షించుగాక! ఈ కాలపు ఇమామ్‌ను వీరు స్వీకరింతురు గాక! ప్రపంచ వాసుల స్థితుల కొరకు కూడ తరచుగా దుఆ చేయగలరు. వీరు శరవేగంగా వినాశనము వైపు పరుగిడుచున్నారు. అల్లాహ్ తఆలా వీరికి సద్బుద్ధి ప్రసాదించుగాక! ఈ వినాశనము నుండి రక్షించబడుటకు వీరు అల్లాహ్ తఆలాను గుర్తింతురు గాక!.

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి. సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్తోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఎప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా సున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్ధుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

నేటి ఈ పర్వదినము రంజాన్ మాసంలో మనము రుచిచూచిన సత్కార్యములను కొనసాగించుటకు మనకు శ్రద్ధను చూపునదిగా, గుర్తుచేయునదిగా ఉండవలెను. రంజాన్ మాసంలో మనము అనుకరించిన విషయాలు అనగా ప్రార్థనలు, ధానధర్మాలు, ధనత్యాగాలు, దైవదాసుల హక్కులను నెరవేర్చు వంటి విషయాలు సామూహికముగా ఆచరించు నిర్ధిష్ట సమయం ముగిసిపోయింది. కాని సత్కార్యములను కొనసాగించడమే కాకుండా వాటిలో ప్రగతిని సాధించడమే ఒక స్వచ్ఛమైన విశ్వాసి బాధ్యత, నిదర్శనం అనబడుతుంది. మనం ఎన్నో నఫిలి ప్రార్థనలు సల్పినట్టి విధిగావింపబడిన ఉపవాసదీక్షల కాలం నిన్నటితో ముగిసింది. కాని ఈ కాలంలో మనం సల్పిన నఫిలి ప్రార్థనలు, చెల్లించిన దైవదాసుల హక్కుల విధానంను ఇక ముందు కూడ కొనసాగించవలెను. నఫిలి నమాజ్‌లు సల్పునట్టి అలవాటును అలవర్చుకున్నవారు వాటిని యధావిధిగా కొనసాగించుటకు ప్రయత్నించాలి. క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పునట్టి అలవాటు అలవర్చుకున్నవారు ఆ అలవాటును అదే విధముగా కొనసాగించాలి. తమ మనోవాంచలను అదుపులో పెట్టుకొను సామర్థ్యంను పొందినవారు కోరికలను అదుపులో పెట్టుకొనుటకు ప్రయత్నించవలెను. మానవసేవా కార్యక్రమాల వైపు శ్రద్ధ కల్గినచో ఆయా కార్యక్రమాలను స్థిరత్వముగా కొనసాగించుటకు ప్రయత్నించవలెను. క్రమం తప్పకుండా మేము నమాజ్‌లు సల్పుటకు ప్రయత్నాలు చేస్తున్నామని అనేకులు అంటూ ఉంటారు, కాని వారు ఆత్మవిమర్శన చేసుకున్నచో అది కేవలం వారి భ్రమ అని, వాస్తవానికి వారు అలాంటి ఏ ప్రయత్నం కూడ చేయడం లేదని, నమాజ్‌ను సల్పవలసిన బాధ్యతను కూడ వారు సరిగా గుర్తించడం లేదని తెలుస్తుంది. ఒకవేళ వారు మనస్పూర్తిగా ప్రయత్నించినచో వారు తమ ప్రయత్నంలో విఫలం కాలేరు. రమజాన్ మాసంలో సాధారణముగా ప్రతిఒక్కరి పరిస్థితులలో ఎంతో కొంత మార్పు కనిపిస్తుంది. ఇందుకు కారణం?. ఆ మాసంలో సరైన రీతిలో ప్రయత్నం చేయుదురు. కొంత మంది అతి బద్ధకస్తులు, సమాజ మార్పును చూసిన కూడ సిగ్గురాని వారు కాకుండా సాధారణముగా అనేకులలో మేల్కోవాలనే దృఢసంకల్పం కల్గుతుంది. చివరికి ఇతరులను చూచి సహెరి భుజించుటకైనా మేల్కొంటారు. బద్ధకస్తులు కూడ ఈ మాసములో ఫజర్ నమాజ్ సల్పుటకు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి వారిది స్వచ్ఛమైన ప్రయత్నం, అందుకే మనం ఫలితాలను కూడ చూస్తూ ఉంటాము. కావున ఏ పనిలోనైతే 70 నుండి 80 శాతం వరకు ఫలితాలు అనుకూలముగా వెలువడవో ఆయా పనులు సరైన సంకల్పంతో, ఉత్సాహంతో చేయలేదని గ్రహించాలి. అందుకే సత్కార్యములన్నింటిని కొనసాగించుటకు త్రికరణ శుద్ధితో ప్రయత్నించెదమని నేడు మనము ఒక దృఢ సంకల్పమును ఏర్పర్చుకోవాలి. అంతేగాని మేము ప్రయత్నం చేస్తున్నాము అనే భ్రమకు గురి కాకూడదు. ఈ దృఢ సంకల్పంను కల్పించుకున్నప్పుడే మన ఈ పర్వదినము నిజమైన పర్వదినముగా మారుతుంది. అప్పుడే మన ఈ పర్వదినపు ఆనందము సంవత్సరపు ఇతర ఆనంద వేళలపై ఆధిక్యతను చాటుకొంటుంది. ఇదే పర్వదినము అసలు ఉద్దేశం. ఒకవేళ ఈ ఉద్దేశం లేనిచో ఈ రోజు మనం చేసుకున్న అలంకరణలు, రుచికరమైన వంటలు, మిత్రులను కలుసుకోవడాలు, ఇతర మనోహర కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం అన్ని వృధాయే అనబడును. మన శిక్షణాభ్యాసం కోసం దైవాదేశానుసారం ఒక మాసం వరకు కొన్ని అనుమతించబడిన విషయాల నుండి దూరముగా ఉన్నాము. ఎంతో సంతోషంతో, త్యాగస్పూర్తితో వాటికి దూరముగా ఉన్నాము. ఇలా దూరముగా ఉండడమే నేటి పర్వదిన ఆంతర్యము. అదే విధముగా నేడు దైవాదేశానుసారమే పండుగను జరుపుకొనుచున్నాము. ఈ మాసపు శిక్షణాభ్యాసము వలన మనము అలవర్చుకొని నెరవేర్చిన అల్లాహ్ హక్కులు, అతని దాసుల హక్కులను రాబోవు రోజులలో కూడ నెరవేరుస్తామని నేడు వాగ్దానం చేయవలెను.

సంవత్సరములో కేవలం ఒక మాసం మాత్రవే దేవుని ఆదేశానుసారముగా నడుచుకుంటూ, అతని హక్కులను నెరవేర్చినంత మాత్రమున, అదే విధముగా ఈ ఒక్క మాసంలో దేవుని దాసుల హక్కులను నెరవేర్చినంత మాత్రమున మన జీవిత ఆశయం నెరవేరినట్లు కాదని, వాటిని సదా, క్రమం తప్పకుండా నెరవేర్చుతూ ఉన్నప్పుడే మన జీవితాశయం నెరవేరినట్లు భావించబడుననే విషయాన్ని మనలో ప్రతి ఒక్కరు తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఈ రమజాన్ మాసంలో మన నుండి దూరమైన బద్ధకాలను శాశ్వతముగా దూరముగానే ఉంచండి. ఈ మాసంలో మనకు లభించినటువంటి సత్కార్యపు భాగ్యమును కూడ సదా కొనసాగించుటకు ప్రయత్నిస్తూ, దేవుని ప్రీతిని పొందువారలము కావలెను. అప్పుడే మనకు ప్రతి రోజు పండుగా రోజుగా మారుతుంది. ఉదయించే ప్రతి ఉదయం మనలకు అల్లాహ్ ప్రీతికి పాత్రులను చేయునట్టి ఉదయం కావలెను. కావున మనం నిష్టాపరతను అనుసరిస్తూ ఎల్లప్పుడు తమ ప్రార్థనలలో మమేకమై, క్రమం తప్పకుండా వాటిని సల్పువారలము కావలెనని మనం కోరుకోవలెను. దైవదాసుల హక్కులను నెరవేర్చుతూనే నిరుపేదలకు అండగా నిలుచుటకు ప్రయత్నించవలెను. బంధువు మిత్రువులతో సత్ప్రవర్తనతో మెలగవలసి యుండును. తమ హృదయాలను అహం రహితముగా పవిత్రముగా మార్చుకోవలెను. సమాజసేవలో ఉన్నత ప్రామాణికమును నెలకొల్పవలసిన అవసరం ఎంతైన గలదు. ఈ పండుగ సందర్భమును పురస్కరించుకొని నేను ఈ రోజు సమాజ సేవ మరియు దైవదాసుల హక్కులను నెరవేర్చు విషయంను గూర్చి మీకు తెలియ జేయుదును. దేవుని దాసుల హక్కులను నెరవేర్చుట కూడ ఒక ప్రార్థనగానే భావించబడును. ప్రార్థన పరిదిలోకే ఈ సేవాదృక్పథం వచ్చును. ఈ విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. మొత్తానికి నేడు మనం పండుగను జరుపుకుంటున్నాము. ప్రపంచములో అనేక మంది ప్రజలు దుర్భర స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారనే వాస్తవాన్ని అభివృద్ధి చెందిన దేశాలలో ఉన్న అహ్మదీయులు, ఆర్థిక పరంగా ఉన్నత స్థితిలో ఉన్నటువంటి అహ్మదీయులు గుర్తుంచుకోవాలి. ఒక అంచనా ప్రకారం ప్రపంచములో 815 మిలియన్ మంది ప్రజలు ఆకలి దప్పికలతో అలమటిస్తున్నారు. వారికి తినడానికి అన్నం దొరకడం లేదు. ప్రతిరోజు ప్రతి 9 మందిలో ఒకరు ఆకలితోనే నిద్రపోవుచున్నారు. ఒక రోజు మొత్తం అన్నం తినకుండా ఖాళి కడుపుతోనే పడుకుంటున్నారు. ప్రతి ముగ్గురు పిల్లలలో ఒకరికి సరైన పోషకాహారం లభించడం లేదు. వారికి తగినటువంటి పోషకాహారము లభించుట లేదు. నా దృష్టిలో ఈ అంచనాలు, లెక్కలు సరైనవి కావు. ఇంతకు ఎక్కువ మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇవే కాకుండా ఇరాక్, సీరియా, యమన్, లిబీయా వంటి దేశాలలో యుద్ధాల వలన ఎంతో మంది ప్రత్యేకించి పిల్లలకు అహారం, వైద్యం వంటి ప్రాథమిక వసతులు కూడ అందడం లేదు. ఈ సంఖ్య రోజురోజుకు పెరుగుచున్నది. గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాలలో ఒక ఫోటో చక్కర్లు కొట్టుచుండడాన్ని నేను కూడ చూశాను. ఆ ఫోటోపై ఈ విధముగా వ్రాసి యున్నది. ఒక డాక్టర్ ఒక బాలుడికి ఒక రొట్టె ముక్కను ఇచ్చుచుండెను. అప్పుడు ఆ బాలుడు డాక్టర్‌తో మీ వద్ద నాకు ఎన్నడు ఆకలి కలుగకుండా ఉండునట్లుగా ఏదేని ఔషదం ఉన్నదా? అని ప్రశ్నించగా, ఆ డాక్టర్ ఆ బాలుడి బాధను అర్థం చేసుకొని వెంటనే రోదించెను. ఈ ఫోటో ఎంత వరకు సరైనదో కాదో తెలియదు కాని, వాస్తవానికి ఆకలి వలన ప్రపంచంలో పిల్లల పరిస్థితి ఈ విధముగానే ఉన్నది. కాని పిల్లలు ఏమైపోతారనే భయం యుద్ధం చేయాలని తొందరపడుచున్న వారు ఏ మాత్రం ఆలోచించడం లేదు. పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోవుచున్నారు. కేవలం కోల్పోవడమే కాకుండా ఆకలి దప్పికలతో అల్లాడిపోవుచున్నారు.

మొత్తానికి ఈ స్థితిలో మనలో కడుపు నిండా తినేవారు, నేటి పండుగ రోజు విభిన్న రుచుల భోజనాలు ఆరగించేవారు అలాంటి వారిని గురించి కూడ ఆలోచించాలనే భావన మనలో కలగాలి. అన్నం విషయంను ప్రక్కకు పెట్టండి, ప్రపంచంలో అనేక మందికి సరిగా త్రాగాడానికి మంచినీరు కూడ దొరకడం లేదు. వారికి లభించే నీరు ఎంత కలుషితమైన నీరు అనగా మనలో అనేకులు ఆ నీటిని చూడడానికి కూడ ఇష్టపడరు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయాల వైపు శ్రద్దను కనబర్చుతూ, వీటినే విశ్వాసుల చిహ్నంగా పేర్కొనుచూ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపినాడు. వ యుత్ఇమూన త్తఅమ అలా హుబ్బిహీ మిస్కీనన్ వ్వయతీమన్ వ్వ అసీర. ఇన్నమా నుత్ఇముకుం లి వజ్‌హిల్లాహి లా నురీదు మిన్‌కుమ్ జజాఅన్ వ్వలా షుకూర. (అద్దహర్:9-10)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా అనువాదంను తెల్పిరి. ఈ సూక్తి అర్థమేమనగా, " నిజాయితితో సత్కార్యాములు అవలంభించు వారి విశిష్ట లక్షణాలలో ఒక లక్షణమేమనగా వారు కేవలం దేవుని ప్రీతిని పొందుటకై తమ పంచభక్ష భోజనాలను నిరాశ్రయులకు, అనాథలకు, ఖైదీలకు వడ్డించెదరు. ఆపై మేము మీపై ఎలాంటి ఉపకారము చేయడం లేదని, కేవలం దేవుని ప్రీతిని పొందుటకు మరియు అతని చల్లని చూపులు మాపై కేంద్రీకరించుకొనుటకు మాత్రమే ఇలా చేయుచున్నామని, ఇందుకు మేము మీ నుండి ఎలాంటి ప్రతిఫలములను ఆశించడం లేదని, మీరు మాకు కృతజ్ఞతులుగా ఉండాలని కోరుకోవడం లేదని విన్నవించుకొందురు. " (ఇస్లాం తత్వజ్ఞానం, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 357)

ప్రియమైన వస్తువును ఖర్చు చేయుట కూడ సత్కార్యమనబడును, వ్యర్థమైనవి, పనికి మాలిన వస్తువులను ఖర్చు చేయుట సత్కార్యము అనబడదు. కావున తమ ప్రియమైన వస్తువులను ఖర్చుచేయుము, తమను తాము కొంచం కష్టపెట్టుకొని కూడ ఇతరుల సౌకర్యాన్ని గూర్చి ఆలోచించడమే అసలైన సత్కార్యము అనే వాస్తవాన్ని కూడ వారు (అ) ఈ విశ్లేషణలో ఎంతో స్పష్టముగా తెలియజేసినారు. కావున త్యాగస్పూర్తితో పేదలను గూర్చి ఆలోచించి, వారి అవసరాలను తీర్చినచో అల్లాహ్ తాలా ప్రీతిని పొందడమే కాకుండా అతని

చల్లని చూపులు కూడ కురియును లేదా అతని సాన్నిహిత్యం లభించుటకు కారణమగును. అప్పుడు ఇది కూడ ఒక ఆరాధనగా మారును. దైవ ప్రీతికొరకు చేపట్టు ఈ మానవ సేవ ఆరాధనగా పరివర్తనం చెందును. రమజాన్ మాసంలో తమ తమ సామర్థ్యములకు అనుగుణముగా ధాన ధర్మాలు చేయాలనే ఆలోచనలు ప్రజలలో కల్గుతాయి. కేవలం కొన్ని రోజులకే పరిమితం కాకుండా ఈ ఆలోచనలు సంవత్సరమంతయు కలుగవలెను. ఇలా సంవత్సరమంతయు ఇలాంటి ఆలోచనలు కల్గినచో, దైవప్రీతి కొరకు పేదలకు సహాయమందించినచో అప్పుడు ప్రతి రోజు పండుగ రోజు అవుతుంది. సంవత్సరమంతయు సంతోషాలు వెల్లువిరుస్తాయి. ప్రాపంచీకులు, ప్రపంచములో గల ప్రభుత్వాలు, సంస్థలు పేద దేశాలకు సహాయమును అందించుటకు, అక్కడి ప్రజల ఆకలి దప్పికలను తీర్చుటకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయుటకు ప్రణాళికలు రూపొందించినచో అందులో 70 నుండి 80 శాతం వరకు ధనమును ఆయా వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలు వారి సేవా ఖర్చుల పేరున వెనుకకు తీసుకొందురు. వారు అలా చేయుటకు గల కారణం వారు దైవప్రీతి కొరకు గాని, దేవుని చల్లని చూపుల కొరకు గాని ఈ సేవా కార్యక్రమాలు చేయడం లేదు. వారు కేవలం సేవా కార్యక్రమాల పేరుతో ప్రజలను తమ గుప్పట్లోకి తీసుకొనుటకు అలా చేస్తున్నారు. కాని విశ్వాసులు ఒక్కరే సేవాకార్యక్రమాలను ఆరాధనలుగా భావించి చేపట్టుతుంటారు. ఇతరులు సంతోషంగా ఉన్నప్పుడే వారు కూడ సంతోషంగా ఉంటారు. జమాఅత్ వ్యవస్థ ద్వారా పేద దేశాలలో ఉన్నటువంటి అనాథలకు, బీదవారికి బియ్యం, దుస్తువులు, విద్య మరియు నిత్యవసర వస్తువుల పంపిణి వంటి కార్యక్రమాలు కూడ చేపట్టడం జరుగుతుంది. కావున సంపన్నులు అన్ని వేళల పేదవారిని గూర్చి ఆలోచించవలెను, వారి ఆనంద సమయంలో పేదవారి భాగాన్ని కూడ వేరు చేయాలి.

అదే విధముగా అనారోగ్యముతో ఉన్నవారికి ఉచిత వైద్యంను అందించుటకు కూడ జమాఅత్ ఖర్చు చేస్తుంది. త్రాగు నీరు, నిత్యావసర వస్తువుల పంపిణికై జమాఅత్ ఖర్చు చేస్తుంది. పేద విద్యార్థుల విద్యాభ్యాసం కొరకు ఖర్చు చేస్తుంది. కావున ఇందుకై తమ తమ ప్రాంతాలలో వ్యక్తిగతంగా ఖర్చు చేయువారు తమ శక్తి కనుగుణముగా విద్య, వైద్య, అనాథ ఫండ్‌లలో చందాలు ఇచ్చుటకు ప్రయత్నించవలెను. అదే విధముగా ఉప శాఖలు గాని, ప్రాంతీయ జమాఅత్ సభ్యులుగాని, అసోసియేషన్స్ సభ్యులు గాని అసోసియేషన్స్ వర్గాలలో ఐఏఏఏఇ పేరుతో ఇంజనీరింగ్ అసోసియేషన్స్ గలదు. ఈ అసోసియేషన్స్ మంచి నీటి సదుపాయాలను కల్పిస్తుంటుంది. ఆఫ్రికాలోని అనేక దేశాలలో మంచినీటి నల్లాలు ఏర్పాటు చేయడమైనది. సోలార్ పంపులను, చేతి పంపులను ఏర్పాటు చేసింది. దుర్గంధ నీటిని త్రాగేవారికి వారి ఇంటి ఎదుట మంచినీటి నల్లాల ద్వారా స్వచ్ఛమైన తీయని మంచినీరు లభించినచో వారిలో కలిగే ఆనందము చూడదగినది. మనలో అనేకులు తమ పిల్లలకు కావలసిన వస్తువులను లేదా దుస్తువులను కొనుగోలు చేసి ఇచ్చినప్పుడు వారిలో కలిగే ఆనందము కన్న ఎన్నో రెట్లు ఎక్కువ ఆనందము వారి ఇంటి ముందు నల్లాల ద్వారా లభించే మంచినీటి వలన ఆ సుదూర ప్రాంతాల ప్రజలలో మనము చూడవచ్చును.

అదే విధముగా హ్యూమానిటి ఫస్ట్ ద్వారా కూడ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆ కార్యక్రమాలలో ముఖ్యమైనవి నిత్యవసర వస్తువులను అందించడం, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం, ఉచిత విద్య, వైద్య రంగాలను కొనసాగించడం, భూకంపాలు, తూఫాన్లు వచ్చినప్పుడు తక్షణ చర్యలు చేపట్టడం వంటివి గలవు. హ్యూమానిటి ఫస్ట్ కార్యక్రమాలలో కూడ జమాఅత్ సభ్యులు ఎంతో ఉత్సాహంతో పాల్గొంటారు. ఆయా కార్యక్రమాలనే ఇతర సంస్థలు లక్షలను వెచ్చించి చేపట్టుతాయి. మన వాలెంటర్స్ కూడ వారితో కలసి పనిచేస్తూంటారు. ఈ విధముగా జమాఅత్ సభ్యులు కొందరు ఆర్థికముగా, మరికొందరు వ్యక్తిగతంగా స్వచ్ఛందముగా పాల్గొంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టుతున్నారు. ఇలాంటి పుణ్య కార్యములలో చాలా మంది భాగస్వాములు కాకుండా దూరముంటున్నారు. కావున నేను ముందుగా తెల్పినట్లు మీ మీ ఆనంద సమయాలలో దైవప్రీతి కొరకు ఇలాంటి పుణ్య కార్యములలో భాగస్వాములు అవుటకు ప్రయత్నించాలి. వాస్తవానికి ఇలాంటి సత్కార్యములను అలవాటుగా చేయడం వలన మీకు లభించే ఆనందము ఇతర తాత్కాలిక ఆనందముల కన్న ఎక్కువగా ఉంటుంది. అదే విధముగా మీ పిల్లలకు కూడ ఇలాంటి అలవాట్లను నేర్పించాలి. పండుగ రోజు వారి పెద్దలు వారికి ఇచ్చునట్టి పండుగ బహుమానాలలో నుండి పేద పిల్లలకు కూడ ఎంతో కొంత ఇచ్చునట్లు చూడగలరు. ఇలా ఈ అలవాటును బాల్యం నుండే అలవర్చినచో భవిష్యత్తులో వారు మానవ సేవా కార్యక్రమాలలో, ఇతర సత్కార్యములలో చురుకుగా పాల్గొననునట్లు చేయును. ప్రజల పట్ల సానుభూతి పరులుగా తీర్చిదిద్దును. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్రహం వారి వెన్నంటి ఉండి వారిని కష్టాల నుండి కాపాడును. సత్కార్యములు చేయువారిగా తీర్చిదిద్దును. ఫలితముగా రాబోవు తరాల వారిలో కూడ ఈ ఉత్సాహం కొనసాగుతూనే ఉంటుంది. ఇదే పండుగ యొక్క వాస్తవ ఆనందం. దైవ దాసుల హక్కులను నెరవేర్చడం, ఇతరుల పట్ల సద్భావనను కల్గి ఉండడం ఎంతో ముఖ్యమో తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే తమ ఉపదేశాలలో తెలియపర్చారు. ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

“ధర్మ శాస్త్రము కేవలం రెండు పెద్ద భాగాలలోనే గలదు. వాటి రక్షణ మానవునిపై తప్పనిసరి. వాటిలో ఒకటి దేవుని హక్కులు చెల్లించడం, రెండవది దేవుని దాసుల హక్కులను చెల్లించడం. దేవుని హక్కులు ఏమనగా, దేవుని పట్ల అభిమానంను కల్గి ఉండడం, అతని పట్ల విధేయతను ప్రదర్శించడం, ప్రార్థనలు చేయడం, ఏకేశ్వరవాదంను కల్గి ఉండడం, అతని ఉనికి, స్వభావరీత్య ఇతరులను భాగస్వాములను చేయకపోవడం ” ఇవి దేవుని హక్కులు అనబడును. అతని అరాధించడం, అతని పట్ల అభిమానంను కల్గి ఉండడం, అతని ఏకేశ్వరత్వంను స్వీకరించడం, కేవలం స్వీకరించడమే కాకుండా ఆచరణాత్మకముగా నడుచుకొనుచూ అతని ఏకేశ్వరత్వంను చాటిచెప్పడం, అతని ఉనికిలో ఉన్నటువంటి విశిష్టతలన్నింటికి సాటి మరెవరు లేరని భావించడం. రెండవ విషయమేమనగా, “దైవదాసుల హక్కులు చెల్లించడం అనగా, తమ సోదరుల పట్ల గర్వమును ప్రదర్శించక పోవడం, కుట్రలు, మోసాలు వంటివి ఏ విధముగా చేయకుండా ఉండడం, ఒక విధముగా సుగుణాలలో ఎలాంటి కపటం ప్రదర్శించకపోవడం వంటివి”. మరల వారిట్లనిరి. “ వినడానికి ఇవి రెండే వాక్యాలు, కాని ఆచరించడానికి మాత్రం చాలా కష్టతరము. ”

మరల ఇట్లనిరి: “ దేవుని ప్రత్యేక అనుగ్రహం మానవునిపై ఉన్నప్పుడే అతడు ఈ రెండు బాధ్యతలను నెరవేర్చుతాడు.” అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహంను మనము అన్వేషించాలి. దానిని ఎవరు కూడ పొందకుండా ఉండరాదు. వారిట్లనిరి. మనం ప్రపంచములో ఏమి చూస్తున్నాము. “ ఒకరు ఆవేశానికి లోనవుతు ఉంటారు. ” అతనికి త్వరగా కోపం వస్తుంది. “ అలా వారు ఆవేశానికి లోనైనప్పుడు వారి మనస్సు పవిత్రముగా ఉండదు, వారి సంభాషణలు మర్యాదగా ఉండవు. మనస్సులో తన సోదరుని కోసం చెడు ఆలోచనలు చేస్తుంటాడు. నోటితో దూషిస్తుంటాడు.”

మరల వారిట్లు తెల్పిరి. “... మానవుడు స్వచ్ఛమైన దాసునిగా మారదలచినప్పుడు తన సుగుణాలను చక్కదిద్దుకొనుటకు రాత్రింభవళ్ళు ప్రయత్నిస్తూ ఉండాలి. ” ఏకేశ్వరవాదంపై నిలబడినప్పుడు తమ గుణగణాలను చక్కదిద్దుకోవాలి.

మరల వారిట్లు తెల్పిరి. “ తమ సోదరుని పట్ల సానుభూతి చూపని చాలా మందిని నేను చూస్తున్నాను. ఒకవేళ తమ సోదరుడు ఒకరు ఆకలితో అలమటిస్తున్నచో అతనిని గూర్చి పట్టించుకునే వారు ఎవ్వరు లేరు. అతని పరిస్థితిని అర్థం చేసుకోవడానికి కూడ సిద్ధముగా లేరు. లేదా అతడు మరేదైన చిక్కులో చిక్కుకున్నచో అతన్ని కాపాడుటకు కొంత మేరకు ధనంను ఖర్చు చేయుటకు కూడ సిద్ధముగా లేరు. పొరుగు వారి మంచి చెడులను పట్టించుకోవాలని, వారి పట్ల సానుభూతి చూపాలని హదీస్‌లలో ఆదేశించడమైనది. చివరికి ఎంతగా అనగా ఒకవేళ మీరు మాంసంను వండుకున్నచో పొరుగు వారికి ఇచ్చుటకు అందులో షోరుబాను ఎక్కువగా పెట్టమని ఆదేశించడమైనది. కాని నేడు మాత్రం అందరు తమ పొట్టలనే చూసుకుంటున్నారు. ఈ ఆదేశాలను ఎవరు పట్టించుకోవడం లేదు. తమ ఇంటికి ప్రక్కన ఉన్నవారే తమ పొరుగువారని భావించకుము. కొన్ని మైళ్ళ దూరంలో ఉన్న మీ సోదరులు కూడ మీ పొరుగు వారే అనబడుదురు.” ఏ విధముగా సానుభూతిని చూపాలి అనే ఒక ప్రామాణికమును ఒక విశ్వాసికి తెలుపడం జరిగింది. ఇతరుల ఆకలి తీర్చుటకు ఏ విధముగా ప్రయత్నించాలి, ఎంతటి శ్రద్ధను చూపాలి అనే విషయాలను తెలుపడం జరిగింది.

మరల వారిట్లు తెల్పిరి. “ పై విషయాలను వారు ఏ స్థాయి వరకు ఆచరిస్తున్నారో, తమ సోదరుల పట్ల ఏ స్థాయి వరకు సానుభూతిని కనబర్చుతున్నావో అని ప్రతి ఒక్కరు ప్రతి రోజు తమను తాము పరిశీలించుకోవాలి. దీనిని గూర్చి సమాధానం చెప్పవలసిన బాధ్యత మానవునిపై గలదు.” మరల ఇట్లనిరి. “హదీస్‌లో ఈ విధముగా గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా నేను ఆకలితో ఉన్నాకూడ నీవు నా ఆకలి తీర్చలేదు, నేను దప్పికతో ఉండగా నీవు నా దాహం తీర్చలేదు, నేను అనారోగ్యముతో ఉండగా నీవు నన్ను పరామర్శించలేదు అని ప్రశ్నించును. ఈ ప్రశ్న ఎవరినైతే అడుగునో వారు ఇట్లందురు. ఓ మా సంరక్షకుడా! మేము నీ ఆకలి తీర్చకపోవడానికి నీవు ఎప్పుడు ఆకలిగా ఉన్నావు?. మేము నీ దాహం తీర్చకపోవడానికి నీవు ఎప్పుడు దాహంగా ఉన్నావు?. మేము నిన్ను పరామర్శించకుండా ఉండడానికి నీవు ఎక్కడ అనారోగ్యముతో ఉన్నావు

అని తిరిగి ప్రశ్నించును. అప్పుడు అల్లాహ్ తాలా ఇలా సమాధానమిచ్చును. ఫలానా నా దాసుడు ఈ విధముగా బాధపడుచుండెను. కాని మీరు అతనిపై ఎలాంటి సానుభూతిని కనబర్చలేదు. అతని పట్ల చూపే సానుభూతియే నా పట్ల సానుభూతి చూపినట్లు అవును. అదే విధముగా మరొక వర్గముతో శబాష్! మీరు నాపట్ల సానుభూతిని చూపారు, నేను ఆకలితో ఉండగా మీరు నా ఆకలి తీర్చారు, నేను దప్పికతో ఉండగా మీరు నా దాహంను తీర్చారు మొ॥ అని మెచ్చుకొనును. అప్పుడు ఆ వర్గము వారు ఓ మా సంరక్షకుడా! మేము ఎప్పుడు నీతో ఇలా ప్రవర్తించాము అని ఆశ్చర్యముతో ప్రశ్నించెదరు. అప్పుడు అల్లాహ్ తాలా మీరు ఫలాన నా దాసుని పట్ల ఇలా వ్యవహరించారు కావున అది నా పట్ల చూపిన సానుభూతియగును అని సమాధానమిచ్చును." మరల ఇట్లనిరి. " వాస్తవానికి దేవుని ప్రాణుల పట్ల సానుభూతి చూపడం ఎంతో గొప్ప పని. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని చాలా ఇష్టపడును. మానవుడు వారి పట్ల సానుభూతి చూపడం......" అనగా అతని దాసుల పట్ల సానుభూతి చూపడం లేదా పేదవారి పట్ల సానుభూతి చూపడం. " దేవుని పట్ల సానుభూతి చూపడమగును." అనగా ఒకరు దేవుని పట్ల సానుభూతి చూపిన వారగుదురు. ఒక ఉదాహరణను ఇస్తూ మరల వారిట్లు తెల్పిరి. "సాధారణముగా ప్రపంచములో కూడ ఈ విధముగా జరుగుతూనే ఉంటుంది. ఒకవేళ ఎవరి సేవకుడైన తన యజమాని మిత్రుని వద్దకు వెళ్ళినచో అట్టి సేవకుని పట్ల తన మిత్రుడు మర్యాద వ్యవహరించనిచో అట్టి మిత్రుని పట్ల ఆ సేవకుని యజమాని సంతోషంను వ్యక్తపర్చునా?. " ఒక వ్యక్తి అనగా ఒక యజమాని సేవకుడు మరొకరి వద్దకు వెళ్ళినప్పుడు అతని పట్ల ఇతరులు మంచిగా వ్యవహరించనిచో అతనిని పట్టించుకొననిచో అతని యజమాని అట్టి వ్యక్తులతో సంతోషంగా ఉండడు. అతడు ఎన్నడైన సంతోషముగా ఉండునా?. " ఎన్నడు ఉండడు. వాస్తవానికి అతనికి ఎలాంటి ఇబంది కల్గించడు. అయినా కూడ సంతోషంగా ఉండడు. ఆ సేవకునికి మర్యాదలు చేయడం, అతనిని మంచిగా చూచుకోవడం వంటివి ఒక విధముగా అతని మంచిగా చూసుకోవడం అని భావించును. అదే విధముగా అల్లాహ్ తాలాకు కూడ అతని దాసుల పట్ల ఎవరైన చులకనగా ప్రవర్తించినచో కోపం వచ్చును. " అల్లాహ్ దాసులను తక్కువ చేసి చూడడం, లెక్క చేయకపోవడం, వారిని పట్టించుకోక పోవడం, వారు ఆపదలో ఉన్నప్పుడు వారికి సహకరించక పోవడం వంటి వాటిని అల్లాహ్ తాలా ఎన్నడు భరించడు. " ఎందుకనగా అతనికి అతని ప్రాణులంటే ఎంతో ఇష్టం. కావున ఎవరైతే దేవుని దాసుల పట్ల సానుభూతిని చూపుతారో వారు ఒక విధముగా దేవున్ని ఆమోదింపజేసుకున్న వారగుదురు."

మరల వారిట్లనిరి " మొత్తానికి మంచి లక్షణాలే ప్రగథులన్నింటికి అలంకారం వంటివి. నా దృష్టిలో దేవుని హక్కులను నెరవేర్చు విషయంను పటిష్టం చేయు అంశం దేవుని దాసుల హక్కులను చెల్లించడమే." సానుభూతి చూపడం, దేవుని దాసుల హక్కులను నెరవేర్చడమే దేవుని హక్కులను నెరవేర్చుటకు పటిష్టం చేయును. అల్లాహ్ దాసులతో పటిష్ట అనుబంధమున ఏర్పర్చుకున్నప్పుడే దేవునితో పటిష్ట అనుబంధము ఏర్పడును. మరల ఇట్లనిరి. " మానవ సమాజం పట్ల ఉత్తమముగా నడుచుకొను వ్యక్తి విశ్వాసాన్ని అల్లాహ్ తాలా ఎన్నడు వృధా చేయడు. మానవుడు దేవుని ప్రీతి కొరకు ఒక పనిని చేపట్టినప్పుడు, తన బలహీన సోదరునికి సహాయంను అందించినప్పుడు ఆ సుగుణం ద్వారా అతని విశ్వాసం పటిష్టమగును. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, ప్రదర్శించడం కొరకు, ఇతరులను మంత్ర ముగ్ధులను చేయడం కొరకు ఏఏ లక్షణాలను ప్రదర్శించునో అవి దేవుని కొరకు లెక్కించబడవు. ఎందుకనగా వారిలో స్వచ్ఛత ఉండదు. స్వచ్ఛత లేనిచోవాటి వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. "

అందుకే త్యాగాలు, చందాలు దేవుని ప్రీతిని పొందుట కొరకు చెల్లించాలి. కాని మన వద్ద ఉన్న సాంప్రదాయ మేమనగా, రమజాన్ మాసంలో దుఆల కొరకు లీస్ట్‌లు సిద్ధం చేయడం జరుగుతుంది. దుఆలు పొందుటకు వీటిని సిద్ధం చేయవచ్చును కాని, గొప్పదనం కోసం మాత్రం ఇలాంటి లీస్ట్‌లు సిద్ధం చేయకూడదు. మరల వారిట్లు తెల్పిరి. " ఇలాంటి ఉద్దేశంతోనే చాలా మంది విశ్రాంతి భవనాలను నిర్మిస్తుంటారు. వారి లక్ష్యం కేవలం గొప్పతనం మాత్రమే." ప్రయాణికుల కొరకు విశ్రాంతి భవనాలను నిర్మిస్తుంటారు. ఉండడానికి భవనాలను నిర్మిస్తారు. ఉచిత సేవ గృహాలను నిర్మిస్తుంటారు. వారి వద్ద ధనము ఉంటుంది. మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేస్తారు. కాని ఇలా చేయడానికి గల కారణం?. " కేవలం పేరు కోసమే" దేవుని ప్రీతి కొరకు చేయరు. నేను ముందుగా తెల్పినట్లుగా సంపన్న దేశాలు పేద దేశాలకు కేవలం వారి స్వప్రయోజనాలను ఆశించి మాత్రమే సహాయమును అందజేస్తుంటాయి. మరల వారిట్లనిరి. "ఒకవేళ మానవుడు దేవుని ప్రీతి కొరకు ఏదేని సత్కార్యము చేసినచో అది ఎంత చిన్న సత్కార్యము అయినను అల్లాహ్ తాలా ఆ సత్కార్యమును వృధా చేయడు. పైగా అందుకు ప్రతిఫలమును అందిస్తుంటాడు. " మరల ఇట్లనిరి. "నేను తజ్కిరతుల్ ఔలియాలో చదివినాను. ఒక దైవ జనుడు ఈ విధముగా తెల్పినాడు. ఒకసారి అనుకోకుండా వర్షం కురువడం ప్రారంభించింది. అలా చాలా రోజుల వరకు ఆ వర్షం కొనసాగుతునే ఉంది. ఆ వర్షపు రోజులలోనే ఒక 80 సంవత్సరాల వృద్ధుడు తన భవనంపై గల ప్రాంగణంలో చిలుకలకు గింజలు వేస్తుండడంను చూశాను. అతడు (అవిశ్వాసుడనే ఆలోచనతో) అవిశ్వాసుని కర్మలు వృధా అవుతాయి అనే ఆలోచనలతో నీవు చేస్తున్న ఈ సత్కార్యమునకు ఏదేని ప్రతిఫలం లభిస్తుందని ఆశిస్తున్నావా? అని ప్రశ్నించాను." ఆ దైవ జనుడు ఆ అగ్నిని పూజించే వృద్ధుడిని ప్రశ్నించెను. "అందుకు ఆ వృద్ధుడు అ౦ తప్పకుండా లభిస్తుందని సమాధానమిచ్చెను. మరల ఆ దైవ జనుడే ఇలా తెలిపెను. ఒకసారి నేను హజ్ చేయుటకు వెళ్ళాను. అక్కడ కూడ నేను ఆ వృద్ధుడినే చూశాను. ఆ వృద్ధుడు నన్ను గుర్తించి చూడుము! ఆరోజు నేను వేసిన గింజలు ప్రతిఫలమును ఇచ్చాయా? లేదా? అని నన్ను ప్రశ్నించెను. అనగా ఆ గింజలు ( నేను వేటినైతే పక్షులకు వేసేవాడినో) నన్ను ఇస్లాంను స్వీకరించు నట్లు చేసినవి." ఆ అగ్నిని పూజించు వృద్ధుడు ఆ సత్కార్యమును ప్రపంచ ప్రయోజనముగా భావించలేదు. అతడు కేవలం ఆ సత్కార్యము అతనిని ఇస్లాంను స్వీకరించుటకు కారకుడిని చేసినవని, దేవుని ప్రీతిని పొందునట్లుగా చేసినవని భావించెను.

మరల వారిట్లు తెలిపెను. "హదీస్‌లో కూడ ఇలా ఒక కథనము గలదు. ఒక అనుచరుడు అ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని నేను మూర్ఖత్వపు కాలంలో చాలా ధానధర్మాలు చేశాను." నేను ఖర్చు చేశాను, నిస్వార్థముగా ఖర్చు చేశాను. మానవ సమాజంపై సానుభూతితో ఖర్చుచేశాను. "అందుకు నాకు ప్రతిఫలము లభిస్తుందా? అని ప్రశ్నించెను. అందుకు అ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ధాన ధర్మాల వలనే నీకు ఇస్లాం స్వీకరించు భాగ్యం లభించినదని సమాధానమిచ్చిరి." ఆ ఫలములనే అనుభవిస్తున్నావు. అల్లాహ్ తాలా ఆ సత్కార్యములను స్వీకరించి మీకు ఇస్లాంను స్వీకరించు భాగ్యమును ప్రసాదించెను. మరల ఇట్లనిరి. " స్వచ్ఛతతో చేసిన ఏ చిన్న సత్కార్యమును కూడ అల్లాహ్ తాలా వృధా చేయడని తెలుస్తుంది. పైగా మానవుల పట్ల సానుభూతి కల్గి ఉండడం, వారి మంచి చెడులను పర్యవేక్షించడం వంటి ద్వారా దైవ హక్కులను చెల్లించు విషయంలో పటిష్టం ఏర్పడును." మనము దేవుని ప్రీతి కొరకు సత్కార్యములు చేయాలని, ప్రపంచ ప్రయోజనాల కొరకు చేయకూడదని కూడ తెలుస్తుంది. పైగా ఇవి దేవుని హక్కులను చెల్లించుటకు రక్షణ కవచంలా మారుతాయి.

మరల వారిట్లనిరి. " కావున మానవ సమాజం పట్ల సానుభూతి కల్గి ఉండడం ఎంత గొప్ప విషయమనగా, ఒకవేళ మానవుడు ఆ గుణంను విడిచి పెట్టినచో లేదా దాని నుండి దూరముగా ఉండినచో నెమ్మది నెమ్మదిగా వారు రాక్షసులుగా మారుతారు. మానవుడు ఇతర సోదరులతో ప్రేమ అనురాగం, ఆప్యాయతతో కలసి ఉంటూ వారిలో ఎలాంటి విభేదాలను సృష్టించకుండా ఉన్నంత వరకే మానవుని మానవత్వం ప్రయోజనంను చేకూర్చుతుంది. ఈ విషయమును సాది రహ్మాహుల్లాహు ఈ విధముగా తెల్పినారు.

" బనీ ఆదమ్ అ అజాయే యక్ దీఘరాంద్"

అనగా ఆదమ్ సంతానము పరస్పరం అవయవములాంటి వారు. మరల వారిట్లనిరి. "సానుభూతి పరిది నా దృష్టిలో ఎంతో విశాలమైనది. ఏ జాతిని గాని ఏ వ్యక్తిని గాని ఆ పరిది నుండి దూరంగా ఉండ నీయకుము." ఏదేని ఒక జాతి పట్లనే సానుభూతి చూపడం సమంజసం కాదు. ప్రతి

ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 13 JUN 2019 Issue No. 24

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఒక్కరి పట్ల సానుభూతితో వ్యవహరించాలి. ఎవరిని కూడ వేరు చేయకూడదు. “ నేను నేటి మూర్ఖుల వలే సానుభూతిని కేవలం ముసల్మానులకే పరిమితి చేయమని ఆదేశించడం లేదు. అలా కాదు. మీరు దేవుని ప్రాణులన్నింటితో సానుభూతితో వ్యవహరించుము. వారు ముసల్మానులైనను సరే, లేదా హైందవులైనను సరే, లేక మరెవరైనను సరే. కేవలం తమ జాతి వారి వరకే సానుభూతిని చూపినట్టి వారిని నేను ఏ మాత్రం ఇష్టపడను. వారిలో కొందరు ఇలాంటి ఆలోచనలు కూడ కల్గి ఉంటారు.” అనగా కొందరు ఇలాంటి ఆలోచనలను, అభిప్రాయాలను కల్గి ఉంటారని వారు (అ) ఇక్కడ తెలుపడం జరిగింది. “ ఒకవేళ ఒక తీయని కుండలో” అనగా పంచదార పాకం ఉన్నటువంటి కుండలో చేతిని ముంచి మరల ఆ చేతిని నువ్వుల బస్తాలో పెట్టగా ఎన్ని నువ్వులు ఆ చేతికి తగులునో అంతవరకు ఇతరులను మోసం చేయవచ్చునని నమ్మేవారుకూడ కొందరు ఉంటారు. అనగా ఇతర కులస్తులు ఒక సామెతను కనిపెట్టుకోవడం జరిగింది. అబద్ధం ఆడుటకు, మోసం చేయుటకు వారొక ప్రామాణికమును ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్థాయి వరకు అబద్ధం గాని, మోసం గాని సబబే అని వారు భావిస్తుంటారు. అనగా పైన తెల్పినట్లుగా బెల్లం లేదా పంచదార పాకం ఉన్నటువంటి కుండలో చేతిని ముంచి మరల ఆ చేతిని నువ్వుల బస్తాలో ముంచినచో ఎన్ని నువ్వులు చేతిని అంటి పెట్టుకొనునో ఆ స్థాయి వరకు అబద్ధం ఆడవచ్చును, ఆ మేరకు మోసం చేయవచ్చునని వారు భావించెదరు. ఇది ఇస్లాం బోధనలను నాశనం చేసినవారి దుస్థితి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా మనకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు లభించడం మనకు అల్లాహ్ చేసిన ఉపకారం.

మరల వారిట్లనిరి. “వారిలో గల ఈ దుర్బుద్ధి చాలా నష్టాన్ని చేకూర్చాయి. చివరికి వారిని రాబందులుగా, జంతువులుగా మార్చివేశాయి. కాని నేను మీకు పదే పదే చేయు హితోపదేశమేమనగా, మీరు మీ సానుభూతి పరిదిని ఎన్నడు కూడ పరిమితం చేయకుము. అల్లాహ్ తాలా సూచించిన బోధనలకు అనుగుణముగా సానుభూతిని ప్రదర్శించుము. అనగా **ఇన్నల్లాహా యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్‌బా** అనగా ముందుగా సత్కార్యములను ఆచరించుటలో న్యాయబద్ధతను కాపాడుము. నీతో సత్ప్రర్తనతో వ్యవహరించిన వారితో నీవు కూడ సత్ప్రవర్తనతో వ్యవహరించుము.

మరల రెండవ స్థాయి ఏమనగా, మీరు అంతకు మించికూడ వారితో వ్యవహరించుము. ఇది ఉపకారము అనబడును. ఉపకారపు స్థాయి సత్కార్యపు స్థాయిని మించినదై ఉండును. ఇది గొప్ప సత్కార్యము. కాని ఉపకారం చేసినవారు ఏదో ఒకరోజు వారు చేసిన ఉపకారమును చెప్పుకొను అవకాశం గలదు. కావున అందుకు మించిన మరొక స్థాయి గలదు. అదేమనగా మానవుడు తనకోసం చేసుకున్న విధముగా సత్కార్యమును ఆచరించవలెను.” అనగా వారు చేయునట్టి సత్కార్యము ద్వారా వారిపై గల వారి ప్రేమ కూడ బహిర్గతం కావలెను. “అందులో ఉపకారమును గుర్తుచేయు ఆలోచనయే కలుగదు.” ఉపకారంను తెలుపడం ఉండదు. “ తల్లి తన పిల్లలను పోషించినట్లుగా, ఆమె ఆ పోషణలో ఎలాంటి ప్రతిఫలమును, పరోపకారమును ఆశించదు. తమ పిల్లల కోసం అన్ని రకాల సుఖాలను, విశ్రాంతులను త్యాగం చేస్తుంటారు. అది ఒక స్వాభావిక చర్య. ” నిస్వార్థముగా తల్లి తన పిల్లలకు సేవ చేస్తుంది. ఇప్పుడు మూడవ స్థాయికి చెందిన సత్కార్యము. అదేమనగా **వఇయిత ఇజిల్ ఖుర్బా** స్థాయిలో సేవ చేయడం. ఒక తల్లి తన పిల్లలకు చేయు సపర్యలు ఇందుకు అన్నింటికి మించిన ఒక గొప్ప ఉదాహరణ. ప్రాపంచికములో మునిగిన ఒక వ్యక్తిలో ఈ స్వభావం ఎక్కడ కనిపించదు. వీరు ఉపకార స్థాయి వరకు చేరుకుంటారు, కాని సమయం వచ్చినప్పుడు వారు చేసిన ఉపకారమును ప్రకటిస్తుంటారు. ఒకవేళ పేద దేశాల ప్రభుత్వాలు తమ లక్ష్యమును చేరుకోలేక పోవుచున్నచో లేదా చిన్న చిన్న ప్రభుత్వాలు వాటి గమ్యంను చేరుకోలేక పోవుచున్నచో అనగా ఆయా దేశాల పేద ప్రజల కోసం వారు రూపొందించిన ప్రణాళికకు అనుగుణముగా వారు నడుచుకోలేక పోవుచున్నచో వాటిని ప్రారంభించిన వెంటనే తమ ప్రణాళికలను వెనుకకు తీసుకొంటాయి. పైగా వారి జీవితాలను కూడ పట్టించుకోవు. ఈ కారణం చేతనే కొన్ని ముసల్మాను దేశాలు బాంబుల వర్షం కురుస్తున్న దేశాలుగా మారుతున్నాయి. పెద్ద పెద్ద ముస్లిం దేశాలు కూడ ఈ విధముగానే నడుచుకుంటున్నాయి. సిరియా ఈ కారణం చేతనే బలి అవుతుంది. సంపన్న దేశమైన సౌది అరబ్ దేశం విధించిన ఫాలసీల పట్ల ఆ దేశం పూర్తి విధేయతను చూపలేక పోయింది. అందుకే ఆ పేదలను అంతమొందించు, వారి అమాయక పిల్లలను కూడ అంతమొందించుము, వారి మహిళలను అంతమొందిచుము, వారి వృద్ధులను అంతమొందించుము, శాంతి భద్రతలతో ఉన్నటు వంటి నగరాలను కూడ నాశనం చేయుము అని నిర్ణయించుకున్నవి. ఇలాంటి ఆలోచనలు ఉన్నచో వారికి దేవుడు లభించడు. ఈ ప్రణాళికలు అల్లాహ్ తాలా ప్రీతిని పొందడానికి కాదు, వీటి వలన అల్లాహ్ తాలా వారికి లభించడు. కావున నేడు అహ్మదీయులే నిస్వార్థముగా సేవలందించుటకు ముందుకు రావలెను. రెండవది ఈ దౌర్జన్యుల దౌర్జన్యంను అంతమొందించుమని దుఆలు కూడ చేయాలి. ఈ విషయాన్ని వివరిస్తూ మరల వారిట్లు తెల్పినారు. “ .. కావున స్వాభావిక స్థాయికి చేరునట్టి ఉత్సాహంతో సత్కార్యములు చేయవలెను. ఎందుకనగా ఎదేని వస్తువు అభివృద్ధి చెందుతూ చెందుతూ దాని స్వాభావిక స్థాయికి చేరుకున్నచో అది పరిపూర్ణ స్థాయికి చేరుకుంటుంది. ” (మల్ఫూజాత్ సంపుటి7, పుట 278–284, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ విషయమును గూర్చి మిక్కిలి వివరణ మరొక చోట ఈ విధముగా లభించును. “ స్వాభావిక ఉత్సాహంతో మానవ జాతిపట్ల చూపించు సానుభూతియే **వఇయిత ఇజిల్ ఖుర్బా** అనబడును. ఈ శిక్షణతో దేవుని లక్ష్యమేమనగా ఒకవేళ నీవు పూర్తి పుణ్యాత్ముడిగా మారదలచినచో మీ పుణ్యాలను ఇయితా ఇజిల్ ఖుర్బా అనగా స్వాభావిక స్థాయి వరకు చేర్చుము. ఒక వస్తువు అభివృద్ధి చెందుతూ చెందుతూ దాని స్వాభావిక స్థితి వరకు చేరుకోనిదే ఆ వస్తువు పరిపూర్ణ స్థాయికి చేరుకోజాలదు.” (మల్ఫూజాత్ సంపుటి7, పుట 283, అనుబంధము ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి. “ అల్లాహ్ తాలా సత్కార్యములను అధికముగా ఇష్టపడునని, అతని ప్రాణుల పట్ల సానుభూతి చూపాలని అతడు అశించుచున్నాడనే విషయమును మీరు బాగుగా గుర్తుంచుకొనుము. ఒకవేళ అతడు చెడును కోరుకున్నచో చెడును ఆదేశించును. కాని అల్లాహ్ తాలా వైభవం అలాంటి వాటి కన్న పవిత్రమైనది. ” (సుబ్‌హానహు వ తాలా షానహు) (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 284, ఎడిషన్ 1985)

మనం ఉన్నత ప్రామాణికాలను మరియు దేవుని ప్రీతిని పొందుతూ సత్కార్యములు చేయు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు అందించును గాకా!, అతని దాసుల హక్కులను చెల్లించువారలము కావలెను. మావన సమాజానికి సేవ చేయువారము కావలెను. ఫలితముగా పండుగ యొక్క స్వచ్ఛమైన ఆనందములు మనకు లభించును గాకా! (ఆమీన్).

ఇప్పుడు మనం దుఆ చేద్దాం. దుఆలలో మన పేద సోదరులు, ఆపన్న హస్తులు, నిస్సహాయ సోదరుల కొరకు దుఆ చేయాలి. నిస్వార్థముగా దేవుని దాసుల హక్కులను చెల్లించువారి కొరకు కూడ దుఆ చేయాలి. జీవిత సమర్పితులందరి కొరకు కూడ దుఆ చేయాలి. ఏ స్థాయిలో నైన, ఏ విధముగా నైన జమాఅత్‌కు సేవలందించు ప్రతి ఒక్కరి కొరకు దుఆలు చేయాలి. జమాఅత్ కార్యక్రమాలను విస్తృతం చేయుటకు ఆర్థిక సహాయంను అందించువారి కొరకు కూడ దుఆ చేయాలి. రమజాన్ మాసంలో కూడ సిరియాలో బాంబుల వర్షం కురిపించి కొన్ని రోజుల క్రితం ఎంతో మంది పిల్లలను అనాథలుగా, ఎంతో మంది మహిళలను వితంతువులుగా, ఎందరినో అంగవైకల్యుగా మార్చడం జరిగింది. ఎలాంటి తారతమ్యాలు లేకుండా మహిళల, పిల్లల, వృద్ధుల జీవితాలను నాశనం చేయుచున్నారు. అల్లాహ్ తాలా అట్టి దౌర్జ్యన్యుల నుండి వారిని కాపాడాలని దుఆ చేయగలరు. పాకిస్తాన్‌లో ఉన్న అహ్మదీయులను రోజుకు ఒక విధముగా చిత్ర హింసలకు గురి చేయుచున్నారు. కావున వారి కొరకు కూడ దుఆ చేయగలరు, ఇండోనేషియాలో కూడ కొన్ని రోజుల క్రితం దాడులు జరిగినాయి, కావున అక్కడి వారి కొరకు కూడ దుఆ చేయగలరు. అదే విధముగా అల్ జజాయిర్‌లో ఉన్నటువంటి అహ్మదీయులపై కూడ ప్రభుత్వం కేసులు పెట్టుచు, వారిని శిక్షిస్తున్నది. కావున వారి కొరకు కూడ దుఆ చేయగలరు. దౌర్జ్యన్యుల నుండి అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరిని కాపాడుగాకా!, వారికి కూడ నిజమైన పండుగా ఆనందములు లభించుగాకా!, వారికి కూడ సంతోషములు లభించుగాకా! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz